
ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

5

బుధవారం 3 సెప్టెంబరు 2025



18 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు



నిర్ణయాలపై.. నీలినీడలు

- కోరం లేకుండానే కీలక తీర్మానాలు
- ఎన్జీ రంగా యూనివర్సిటీలో వింత పరిస్థితి
- ధ్వజమెత్తుతున్న విశ్రాంత వీసీలు, రిజిస్ట్రార్లు

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గత ఏడాది తీసుకున్న కీలక నిర్ణయాలను కోరం లేకుండానే ఆమోదించారు. దీంతో ఆయా తీర్మానాలపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. 2024-2025 మధ్య లో జరిగిన సమావేశాల్లో తీసుకున్న అనేక నిర్ణయాలపై వర్సిటీలో పనిచేస్తున్న ఓ ప్రొఫెసర్ గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు బహిర్గతమైన తర్వాత పలువురు విశ్రాంత వీసీలు, రిజిస్ట్రార్లు స్పందిస్తూ కోరం లేకుండా తీసుకున్న నిర్ణయాలు చట్ట వ్యతిరేకమేనని తెలిపారు. ఆయా తీర్మానాల్ని వెనక్కి తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. కోరం కావాలంటే కనీసం ఆరుగురు సభ్యులు వర్సిటీ పాలక వర్గ సమావేశంలో పాల్గొనాలి. అయితే కేవలం ఐదుగురు సభ్యులతోనే కీలకమైన తీర్మానాలు ఆమోదింపజేశారు. సెక్రటరి హోదాలో సమావేశం ఏర్పాటుకు మాత్రమే పరిమితం కావాల్సిన రిజిస్ట్రార్‌ను కూడా కోరం జాబితాలో చూపించారు. ప్రొసీడింగ్ 315 ప్రకారం 2024 డిసెంబరు 20న జరిగిన సమావేశంలో 10484 తీర్మానం ప్రకారం ఆరు కొత్త కార్లు కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో కేవలం వీసీ మాత్రమే భౌతికంగా పాల్గొనగ, మిగిలిన నలుగురు (వివిధ శాఖల అధికారులు) జూమ్‌లో పాల్గొన్నట్లు రికార్డ్ చేశారు. కొత్త వాహనాలు కొనుగోలు చేయవద్దని ప్రభుత్వం ఆదేశించినా (మిగతా 8వ పేజీలో)

● ఆర్థిక కమిటీనే లేదు..

చట్టం ప్రకారం వర్సిటీ ఆర్థిక కమిటీని ఏర్పాటు చేయాలి. అందులో వీసీతో పాటు, కంప్ట్రోలర్, పాలక మండలి నుంచి ఇద్దరు సభ్యులు ఉంటారు. వర్సిటీకి చెందిన ప్రతీ ఆర్థిక వ్యవహారం ఆ కమిటీ ఆమోదం మేరకు మాత్రమే జరగాలి. గడచిన రెండేళ్లుగా ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో అసలు ఆర్థిక కమిటీనే ఏర్పాటు చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని ఓ కీలక అధికారి కూడా అంగీకరించారు.

వీడని వరద

కృష్ణమ్మను వరద వీడనం టోంది. కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలతో ఉరుకులు.. పరుగులతో ప్రవహిస్తోంది. ఎక్కడి కక్కడ జలాశయా లు నిండుకుండల్లా మా రాయి. ఎగువ నుంచి వస్తోన్న నీటిని వచ్చిన ట్లుగా విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ సాగరం దిశగా పయని స్తోంది. నాగార్జునసాగర్ జలాశయంలో పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585.80 అడుగులు ఉంది. ఇదే విధంగా పులిచింతల, ప్రకాశం బ్యారేజీలు కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకున్నాయి. దీంతో అటు సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు గేట్లు ఎత్తి నీటిని దిగువనకు వదులుతున్నారు. దీంతో కృష్ణమ్మ పుష్కరఘాట్లను ముంచు తూ.. కట్టలను తాకుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటివరకు 597 టీఎంసీల నీరు సముద్రంలో కలిసినట్లు సమాచారం. జూలై 29 నుంచి నాగార్జున సాగర్ జలా శయం నుంచి నీటి విడుదల కొనసాగు తోంది. ఇప్పటి వరకు సాగర్ నుంచి దిగువకు 68,51,872 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మరో వైపు పంటల సాగుకు పుష్కలంగా డ్యాం నుంచి నీటి విడుదల చేస్తున్నారు.

నిండుకుండల్లా జలాశయాలు

- నదిలో పెరుగుతోన్న ప్రవాహం
- నాగార్జున సాగర్‌లో 585.80 అడుగుల్లో నీరు
- ఇప్పటివరకు 597 టీఎంసీల కృష్ణాజలాలు కడలికి..



సత్రశాల టెయిల్‌పాండ్ క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

సాగర్ గేట్లు బంద్

శ్రీశైలం నుంచి వరద తగ్గడంతో మంగళవారం రాత్రి 9 గంటలకు సాగర్ క్రస్ట్ గేట్లను అధికారులు మూసి వేశారు. ఇన్‌ఫ్లో తగ్గడంతో సాయంత్రం 5 గంటలకు 18 గేట్లకు తగ్గించారు. ఆ తర్వాత 7 గంటలకు 8 గేట్లు ఆపగా 9 గంటలకు గేట్లన్నింటినీ పూర్తిగా మూసివేశారు.

చప్టాలపై ప్రవాహం..

కొల్లూరు: నదిలో మళ్లీ వరద పోటెత్తడంతో పలు ప్రాంతాల్లో చప్టాలపైగా ఉధృతంగా నీటి ప్రవాహం కొనసాగుతుంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొల్లూరు మండలం అరవింద వారధి ఎగువున గండిలో నుంచి వరద నీరు పెసర్లంక, ఆవులవారిపాలెం గ్రామాలను చుట్టుముడుతోంది. దోనేపూడి కరకట్ట దిగువున ఉన్న పోతార్లంక చప్టాపై నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నదికి వస్తున్న వరదతో లంక గ్రామాల ప్రజలు వణికిపోతున్నారు. పలు ప్రాంతాల్లో తీరంలో, లంకల్లోని పంటలను కూడా ముంచేస్తోందని రైతులు ఆందోళనలో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.



నడికూడి: లో లెవల్ చప్టాపై నుంచి పారుతున్న నీరు

(నరసరావుపేట, విజయపురిసౌత్, రెంటచింతల, తాడేపల్లి టౌన్, అచ్చంపేట, అమరావతి, ఆంధ్రజ్యోతి)

అల్పపీడన ప్రభావంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి. దీంతో నదిలో మళ్లీ వరద ప్రవాహం పోటెత్తింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని వచ్చింది వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తున్నారు. గత 15 రోజుల నుంచి నదిలో నీటి మట్టం భారీగా పెరిగింది. వరద ప్రభా వంతో ఘాట్లు నీటమునిగాయి. దీంతో ఎక్కడి కక్కడ రెవెన్యూ, పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. నదిలోకి ఎవరూ దిగకుండా పర్యవేక్షిస్తున్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనాలతో నదీ తీరంలో బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. ఆగస్టు నెల ప్రారంభం నుంచి నదిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. కొన్ని దగ్గర్ల అయితే ప్రవాహం ప్రమాదకర (మిగతా 8వ పేజీలో)

యూరియా కోసం రైతుల పోరాటం

దాచేపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సాగు పనుల్లో నిమగ్నమవ్వాల్సిన రైతులు యూరియా కోసం పోరాటాలు చేయాల్సి వస్తోం ది. పలుకుబడి ఉన్న వారు ఏదోలా యూరియా ముందుగానే అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. ఇదే సమయంలో అత్యవసరంగా యూరియా కావాల్సిన వారికి దొరకడంలేదు. దీంతో యూరియా వచ్చిందని తెలిస్తే రైతులు పొసుపుస్తకాలతో అక్కడికి పరుగులు తీస్తున్నారు. మంగళవారం దాచేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు రెండు లారీలు యూరియా లోడు రాగా.. సమాచారం తెలిసి రైతులు జోరువానలోనూ ఎగబడ్డారు. రామాపురం, పొందుగుల, దాచేపల్లి, కేసానుపల్లి, ఇరికేపల్లి, గామాలపాడు గ్రామాలకు చెందిన పలువురు పురుషులు, మహిళలు కూడా యార్డుకు వచ్చారు. యార్డులో 50 టన్నుల యూరియా కట్టలు నిల్వ ఉండగా పెద్దసంఖ్య లో రైతులతో యార్డు ప్రాంగణం కిటకిటలాడింది. మరికొద్ది రోజుల్లో యూరియా వస్తుందని ఆందోళన వద్దని ఏవో వెంకటేశ్వర్లు రైతులకు సూచించినా వారు వెనక్కితగ్గలేదు.



నడికూడి యార్డులో యూరియా కోసం ఎగబడుతున్న రైతులు

బార్లకు మరోసారి

- 14 వరకు దరఖాస్తుల స్వీకరణ
- 15న కలెక్టరేట్లలో లాటరీ ప్రక్రియ

(నరసరావుపేట - ఆంధ్రజ్యోతి)

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వ్యాపారుల నుంచి స్పందన లేక.. రెండు సార్లు వాయిదా వేసినా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అత్యధిక బార్లకు వ్యాపారుల నుంచి స్పందన రాలేదు. దీంతో నిబంధనల ప్రకారం నాలుగు దరఖాస్తులు వచ్చిన బార్లకు ఇటీవల అధికారులు లాటరీ తీసి బార్ల నిర్వహణకు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో మిగిలిన బార్లకు మరోసారి దరఖాస్తు ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో గుంటూరు జిల్లాలో 67 బార్లకు, పల్నాడు జిల్లాలో 30 బార్లకు, బాపట్ల జిల్లాలో 15 బార్లకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు గుంటూరు డీసీ డాక్టర్ శ్రీనివాసులు, బాపట్ల ఈఎస్ ఆయేషాబేగం మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. బుధవారం నుంచి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తుల స్వీకరిస్తామన్నారు. 15న కలెక్టరేట్లలో దరఖాస్తుదారుల సమక్షంలో బార్లకు లాటరీ నిర్వహిస్తామన్నారు.



యూరియా అందుబాటులో ఉండాలి

- గిడ్డంగుల తనిఖీలో కలెక్టర్ అరుణబాబు

కారంపూడి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైతుల సాగు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. పట్టణంలోని ఎరువుల గోడౌన్‌లో మంగళవారం కలెక్టర్ తనిఖీ చేశారు. రికార్డులో పేర్కొన్న విధంగా గిడ్డంగిలో ఎరువుల నిల్వలు ఉన్నాయో లేదో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎమ్మార్పీకి మించి ఎరువులు అమ్మినా, యూరియాకు వేరే ఎరువులు లింకు చేసి అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించాలని చూసినా లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.



గోడౌన్‌స్టాక్ రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పాఠశాల, పీహెచ్‌సీల్లోనూ..

ఒప్పిచర్లలోని జడ్పీ హైస్కూల్‌లో కలెక్టర్ తనిఖీ చేశారు. కొద్దిసేపు విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆరో తరగతి విద్యార్థులను ఇంగ్లీష్, హిందీ చదివించగా వారు సరిగా చదవలేకపోయారు. సక్రమంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అన్నం, కూరలు చాలకపోవడాన్ని గుర్తించి హెచ్‌ఎంను ప్రశ్నించారు. వంట సిబ్బందికి నోటీసులు పంపుతామన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ, ఓపీ విభాగం, రికార్డులను తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది పనితీరు, పరికరాల వివరాలు తెలుసుకున్నారు. బాగా పనిచేసి ఆస్పత్రికి మంచిపేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.

పైపులైన్ల నిర్మాణంలో
లోపాలను గమనించాం
● మూడు రోజుల్లో సరిచేయాలని ఆదేశించాం
● ఏపీసీఆర్డీఏ కమిషనర్

పెదగార్లపాడులో
మహిళ దారుణ హత్య
సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు
6

సబ్ జూనియర్స్‌లో
సత్తాచాటిన వేటపాలెం ఎడ్లు

తురకపాలెంలో వైద్య
శిబిరాల నిర్వహణ
● మట్టి, నీటి నమూనాల సేకరణ
8

నగదుకు బదులు కాస్మోటిక్ కిట్లు



- వసతి గృహ విద్యార్థులకు పంపిణీకి సన్నాహాలు
- చార్జీలు పెంచి ఆ మేరకు కిట్లలో నాణ్యమైన వస్తువులు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాస్మోటిక్స్ చార్జీలు సక్రమంగా అందక.. ఒకవేళ వచ్చినా కోతలతో వసతి గృహాల్లోని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో కాస్మోటిక్స్ చార్జీలు పెంచడంతో పాటు నగదుకు బదులు విద్యార్థులకు నేరుగా వారికి అవసరమైన నాణ్యమైన వస్తువులతో కిట్ల పంపిణీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నగదు బదులు కాస్మోటిక్స్ వస్తువులను కిట్ల రూపంలో పంపిణీతో గోల్‌మాల్‌కు కూడా ఆస్కారం ఉండదని పలువురు భావిస్తున్నారు. దీనికితోడు తమకు అవసరమైన వస్తువులు ప్రభుత్వం కిట్ల రూపంలో పంపిణీ చేస్తుందని తెలిసి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వసతిగృహాలు, ఆదర్శ పాఠశాలలు దాదాపు 100కిపైగా ఉండగా 12 వేలమందికిపైగా విద్యార్థులు వసతి పొందుతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలు 23 ఉండగా 11 వేల మందికిపైగా విద్యార్థులు వసతి పొందుతున్నారు. వారందరికీ కాస్మోటిక్స్ కిట్లు అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.



సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం

కిట్లలో ఉండే వస్తువులు

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు కొబ్బరినూనె, టూత్‌పేస్టు, షాంపు, స్నానం, దుస్తులు ఉతుక్కునే సబ్బులు ఉంటాయి. విద్యార్థినులకు అదనంగా బొట్టు బిళ్లలు, పౌడర్, శానిటరీ నాప్కిన్ ఉంటాయి.

చార్జీల పెంపు ఇలా..

మూడో తరగతి నుంచి ఆరో తరగతి విద్యార్థులకు గతంలో నెలకు రూ.100 చెల్లిస్తుండగా దానిని రూ.125కు పెంచారు. విద్యార్థినులకు రూ.110 నుంచి 130కి పెంచారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ.125 నుంచి రూ.150, విద్యా ర్థినులకు రూ160 నుంచి రూ.200 పెంచారు. కేజీబీవీల్లోని ఇంటర్ విద్యార్థులకు రూ.125 నుంచి రూ.200 వరకు, విద్యార్థినులకు రూ.160 నుంచి 250 వరకు కాస్మోటిక్స్ చార్జీలు పెంచారు. బాలురకు హెయిర్ కటింగ్ చార్జీని రూ.30 నుంచి రూ.50కి పెంచారు. ఇలా పెంచే మొత్తాలకు కాస్మోటిక్స్ కిట్లు అందజేయనున్నారు.

స్త్రీశక్తి.. సూపర్ హిట్

- రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు, పవన్ కృషి
- స్త్రీశక్తి విజయోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ఇచ్చిన హామీ మేరకు స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ అయ్యిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. సూపర్‌సిక్స్ సూపర్‌హిట్, స్త్రీశక్తి విజయోత్సవ సభ స్థానిక భువనచంద్రటౌన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించారు. చిన్నారులు, మహిళల నృత్యాలతో థియేటర్ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. సభకు సీనియర్ టీడీపీ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమర్థవంత మైన నాయకుడు చంద్రబాబు, పట్టుదల ఉన్న పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో నెలకు రూ.1500 మహిళల ఖాతాల్లో జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరా వు, ఏపీ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్, కల్చరల్ సొసైటీ కార్పొ రేషన్ చైర్‌పర్సన్ మంజులారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు మన్నవ మోహన కృష్ణ, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి బీమినేని వందనాదేవి, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శేషమ్మ, బీజేపీ నేత రంగిశెట్టి రామకృష్ణ, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతితో పాటు ఆచంట సునీత, డాక్టర్ కంకణంపాటి భారతి, నల్లపాటి రామచం ద్రప్రసాద్, డాక్టర్ నీ గౌతమి, దాసరి ఉదయశ్రీ, క్రోసూరి రాధిక, కను మూరి లక్ష్మీ, వల్లెపు నాగేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, మానుకొండ శివప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో కిక్కిరిసిన భువనచంద్ర టౌన్ హాల్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

యువతకు మంచి భవిష్యత్తే పవన్ సంకల్పం

● మంత్రి మనోహర్ ● ఘనంగా జనసేన అధినేత జన్మదిన వేడుకలు



ఆస్పత్రిలో రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : యువతకు అద్భుత భవిష్యత్తు అందించాలనేదే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంకల్పమని, ఆయన ఆశయ స్ఫూర్తిగా ప్రజల కోసం పని చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టినరోజు మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ సమాజానికి ఏదో చేయాలనే తపన పవన్ కల్యాణ్‌లో ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించారని చెప్పారు. అంత గొప్ప కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు రాష్ట్రానికి అవసరమని, రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాలను గతంలో ఉన్న పరిస్థితులకు భిన్నంగా పనితీరు బాగుందని, ఇతర జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం ఇక్కడకు రావడం మంచి పరిణామమన్నారు. 300లకు పైగా డెలివరీలు, మరో 300లకు పైగా ఇన్‌పేషెంట్స్, వెయ్యికి పైగా అవుట్ పేషెంట్లకు సేవలు అందిస్తున్నారని మరింత సమన్వయంతో వైద్యులు, సిబ్బంది పని చేసి ఆస్పత్రి ప్రతిష్ట పెంచాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఆసుపత్రి వైద్యులు, జనసేన నాయకులు తోటకూర రమణరావు, జెట్టి గుణ, సాయి, రామకృష్ణ, పసుపులేటి మురళీకృష్ణ, రాంప్రసాద్, జాకీర్‌హుస్సేన్, కిరణ్‌కుమార్, రవికాంత్, హరికృష్ణ, గౌరీశంకర్ పాల్గొన్నారు.

'స్త్రీశక్తి' విజయోత్సవంపై ధన్యవాదాలు

● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 1వ తేదీకి టీడీపీకి ఎంతో విశేషముందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు మొదటిసారిగా 1995 సెప్టెంబరు 1వ తేదీన ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఆయన వెన్నంటే ఉన్నారనేందుకు గడిచిన ఎన్నికల్లో వచ్చిన మెజార్టీనే నిదర్శమన్నారు. 2013 సెప్టెంబరు 1వ తేదీన రాష్ట్ర విభజన సమయంలో విపత్కర పరిస్థితుల్లో గురజాల నియోజకవర్గం పొందుగల నుంచి ఆత్మగౌరవ యాత్ర నడపడంతో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని సీఎం చంద్రబాబు అనేక చోట్ల ప్రస్తావించడం జరిగిందన్నారు. సెప్టెంబరు 1వ తేదీన పిడుగురాళ్లలో నిర్వహించిన స్త్రీశక్తి విజయోత్సవ సభకు నియోజకవర్గంలోని ప్రతి ఆడపడుచు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే యరపతినేని అభినందించారు. గురజాల నియోజకవర్గంలో కూడా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం సంక్రాంతికి పిడుగురాళ్ల నుంచి ప్రారంభమై నియోజకవర్గమంతటా అందజేస్తామన్నారు.

పెదగార్లపాడులో మహిళ దారుణ హత్య



హత్య జరిగిన ప్రాంతానికి తరలివస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు

దాచేపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వితంతు మహిళను దారుణంగా హత్య చేసిన సంఘటన మంగళవారం దాచేపల్లి మండలం పెదగార్లపాడులో జరిగింది. సంఘటనకు సంబంధించి దాచేపల్లి సీఐ భాస్కరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పల్నాడు జిల్లా దాచే పల్లి మండలం పెదగార్లపాడు గ్రామానికి చెందిన ముస్యం పోలేమ్మ(52) పెదగార్లపాడులో నివాసం ఉంటూ.. గత కొద్ది రోజులుగా గుంటూరులోని తమ కుమార్తె వద్ద ఉంటుంది. వితంతు పింఛ న్‌ను తీసుకొనేందుకు ఆగస్టు 31న పెదగార్లపాడు వచ్చింది. సెప్టెం బరు 1వ తేదీన పింఛన్ తీసుకుంది. మరుసటి రోజు గుంటూరు కుమార్తె వద్దకు వెళ్తానని బంధువులు, స్థానికులతో చెపింది. కానీ మంగళవారం ఆమె తలుపు తీయక పోవటం, గుంటూరు నుంచి కుమార్తె ఫోన్ చేస్తున్నప్పటికీ బదులు ఇవ్వక పోవటంతో స్థానికులకు సమాచారం ఇచ్చారు. స్థానికులు వచ్చి పరిశీలించగా పోలెమ్మ రక్తపు మడుగులో పడి ఉంది. భయాందోళనతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాచేపల్లి సీఐ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్పీ కే శ్రీనివాసరావు, గురజాల డీఎస్పీ జగదీష్ గ్రామానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు. దాచేపల్లి ఎస్ఐలు పాపారావు, సౌదర్‌రాజన్‌లు సీఐ భాస్కరరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు పోలెమ్మ హత్యకు గల కారణాలను, ఇతర ఆధారాలను పోలీసుల దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

రైతులకు అధిక లాభాలు వచ్చేలా సంగం నిర్ణయాలు : చైర్మన్ ధూళిపాళ్ళ

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సంగం సీడ్ ప్రాజెక్ట్ ద్వారా షుగర్ లెస్ ధాన్యం విత్తనాలను, అభివృద్ధి చేసిన బీపీటీ విత్తనాలను రైతులకు అందించామని అలాగే టమాటో సీడ్ రైతులకు అందించేలా చర్యలు చేపట్టినట్లు సంగం డెయిరీ చైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. సంగం డెయిరీ ప్రాంగణంలో మంగళవారం సంగం పాలకవర్గ సమావేశం జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ మినుము, పెసర, గడ్డి జాతి విత్తనాలను త్వరలోనే రైతులకు అందించేలా ప్రయోగాలు జరుగుతున్నాయన్నారు. సంగం పాల ఉత్పత్తిదారులకు పాడి, పంట ద్వారా అధిక దిగుబడులు, అధిక లాభాలు వచ్చేలా సంగం పాలకవర్గ నిర్ణయాలు ఉంటాయని అన్నారు. అలాగే రైతులకు మేలైన పశుసంపదను అందించేలా సెక్స్‌డ్ సెమన్ ద్వారా జన్మించే మేలైన పడ్డ దూడలను హీపర్ ప్రాజెక్టు ద్వారా సేకరించి పెంచి తిరిగి రైతులకు అందించేలా ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు చెప్పారు. పన్నీర్ ప్లాంటును అధునాతన యంత్ర పరికరాలతో ఏర్పాటు చేయడానికి పాలకవర్గం ఆమోదించిందని చెప్పారు. పాల సేకరణ, ప్రాసెసింగ్ మార్కెటింగ్ అంశాలను దృష్టిలో ఉంచుకొని కొత్త ఉద్యోగుల నియామకం, నూతన ప్రాంతాలలో మార్కెట్ విస్తరణ, చిల్లింగ్ సెంటర్ల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో సంగం డెయిరీ ఎండీ పి గోపాలకృష్ణ, చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ అనిల్ కుమార్, పాలకవర్గ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అక్రమ మెటల్ క్వారీయింగ్‌పై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు

యడ్లపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పరపాలెం గ్రామ పరిధిలో గల కొండలలో అనుమతుల్లేకుండా మెటల్ క్వారీయింగ్ చేస్తున్న విషయం ఉప్పరపాలెం గ్రామస్తులు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏళ్ళ తరబడి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మెటల్ క్వారీయింగ్ చేస్తున్నారంటూ అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారు గుంజి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టారాజ్యంగా క్వారీయింగ్ జరుపుతున్నారన్నారు. రెండు నెలల క్రితం ఫిర్యాదు చేయగా కలెక్టర్ విచారణకు ఆదేశించగా ఆర్డీవో మధులత క్వారీయింగ్ నిలుపుదల చేయించి మైనింగ్, రెవెన్యూ సిబ్బందితో ఉమ్మడి సర్వే చేపట్టారు. అయితే సర్వేలో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ అర్థాంతరంగా సర్వే నిలిపివేశారన్నారు. అయితే అధికారులు అనుమతి ఇవ్వకుండానే క్వారీ, క్రషర్ యజమానులు కూడబలుక్కుని 15 క్వారీలలో భారీగా బ్లాస్టింగ్‌లు చేస్తూ ప్రమాదకరంగా క్వారీయింగ్ నిర్వహిస్తున్నారన్నారు. గ్రామానికి ఆనుకుని ఉండడం వలన బ్లాస్టింగ్ ధాటికి బోర్లు కూలిపోతున్నాయని, ఇళ్ళు పగుళ్లు ఇస్తున్నాయని, వాతావరణం, నీరు కలుషితమవుతున్నదన్నారు. ఉప్పరపాలెం కొండలలో క్వారీయింగ్‌ను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్‌ను కోరినట్లు శ్రీను వెల్లడించారు. అలాగే అనుమతుల్లేకుండా క్వారీయింగ్ చేస్తున్న వారి వివరాలను కూడా ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.



ఉప్పరపాలెం గ్రామ పరిధిలోని కొండ క్వారీలు

బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొని తండ్రీ కుమారుడు మృతి



ఆర్టీసీ బస్సు ఢీకొనగా రోడ్డుపై పడిన బైక్

ఫిరంగిపురం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొనగా బైక్ పై ఉన్న తండ్రి కుమారుడు మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలోని మేరికపూడి గ్రామం వద్ద జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకా రం రుసుం వెంకటేశ్వర్లు కుటుంబం నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన వారు. వీరు గత పది సంవత్సరాల క్రితం ఫిరంగిపురం మండలం మేరికపూడి గ్రామానికి వచ్చి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం సుమారు 10.30 గంటల సమయంలో గ్రామా నికి దగ్గరగా ఉన్న పెట్రోల్ బంకు వద్దకు బైక్ పై వచ్చిన తండ్రి రుసుం వెంకటేశ్వర్లు(55) అతని కుమారుడు భార్గవ్(23)లు పెట్రోల్ పోయించుకొని తిరిగి మేరికపూడి వెళ్తున్నారు. ఈ లోగా గుంటూరు నుంచి నరసరావుపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు మేరికపూడి గ్రామ వద్ద డ్రైవర్ అజాగ్రత్తతో బస్సు బైక్ హ్యాండిల్‌కు తగలటంతో బైక్ అదుపు తప్పి రోడ్డు పై పడింది. బైక్‌పై ఉన్న తండ్రీ, కొడుకుకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టు పక్కల వారు క్షతగాత్రులను నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుమారుడు భార్గవ్ మృతి చెందగా, తండ్రి వెంకటేశ్వర్లును మెరుగైన చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహాలకు నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహిం చారు. మృతుడు వెంకటేశ్వర్లుకు భార్య పార్వతి, కుమార్తె దీపిక ఉన్నారు.

నీటి పారుదల పనితీరు మదింపు కమిటీ

రాష్ట్ర జల వనరుల శాఖ ఉత్తర్వులు

అమరావతి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆదేశాల మేరకు నీటి పారుదల పనితీరు మదింపు కమిటీని నియమిస్తూ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రస్థాయిలో ఈటీ టూల్ కోర్ గ్రూప్‌ను జల వనరుల శాఖ ఏర్పాటు చేసింది. ఈ బృందంలో విజయవాడ సీడీవో చీఫ్ ఇంజనీరు, వ్యవసాయ శాఖ డైరెక్టరు, హైదరాబాద్ జీఐఎస్ డైరెక్టర్, ఎన్ఐహెచ్ కాకినాడ సెక్షన్ ఆఫీసర్ ఉంటారు. ఈ అధికారుల బృందం.. సీడబ్ల్యూసీకు, ప్రపంచ బ్యాంకుకు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల తీరు, నాణ్యతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు వివరిస్తుంది.

కేరళ అర్బన్ కాన్‌క్లేవ్‌కు మేయర్లు

అమరావతి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కేరళలోని కోచిలో ఈ నెల 12 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న కేరళ అర్బన్ కాన్‌క్లేవ్-2025కు హాజరయ్యేందుకు పలువురు మున్సిపల్ మేయర్లను, కమిషనర్లను ఎంపిక చేస్తూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. కేరళ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఈ కాన్‌క్లేవ్‌కు గ్రేటర్ విశాఖ మేయర్ పి.శ్రీనివాసరావు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోవెలమూడి రవీంద్రతోపాటు సీడీఎంఏ, విజయవాడ మున్సిపల్ కమిషనర్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, హిందూపూర్ మున్సిపాలిటీ కమిషనర్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌లు హాజరుకానున్నారు.

11న జిల్లా పరిషత్ స్టాడింగ్ కమిటీ సమావేశం

గుంటూరు సిటీ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ స్టాడింగ్ కమిటీ సమావేశం ఈ నెల 11వ తేదీన ఏర్పాటు చేస్తున్నట్టు సీఈఓ వీ జ్యోతిబసు వెల్లడించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా ఆధ్వర్యంలో కీలకమైన శాఖలకు చెందిన అంశాలపై ఆసక్తికరమైన చర్చ జరగనుంది

డెల్టా ఎక్స్‌ప్రెస్ ఇక 6.35కే సికింద్రాబాద్‌కు చేరిక

గుంటూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నిత్యం రాత్రి వేళ ప్రయాణించే నంబరు. 17626 రేపల్లె - వికారాబాద్ డెల్టా ఎక్స్‌ప్రెస్ బుధవారం(ఈ నెల 4వ తేదీ) నుంచి ఉదయం 6.35కే సికింద్రాబాద్ చేరుకొంటుంది. ఈ మేరకు రైల్వే బోర్డు సమయపట్టికని సవరించింది. దీని వలన ప్రయాణికులు సికింద్రాబాద్‌కు త్వరితగతిన చేరుకొని గమ్యస్థానాలకు వెళ్లేందుకు సులభతరంగా ఉంటుంది. ఈ రైలు బేగంపేటకు ఉదయం 7.02, సనత్‌నగర్‌కు 7.11, హఫీజ్‌పేటకు 7.20, లింగంపల్లికి 7.30, నాగాలపల్లికి 7.40, శంకర్‌పల్లికి 7.50, గుల్లగూడకు 7.59, చిట్టిగడ్డకు 8.09, వికారాబాద్‌కు 9.20కి చేరుకొంటుంది.

నిరుద్యోగ నిర్మూలనకు కృషి

● జాబ్‌మేళాలో 62 మంది ఎంపిక
● జిల్లా ఉపాధి కల్పనాధికారి రవీంద్రనాయక్



మాట్లాడుతున్న జిల్లా ఉపాధి కల్పనాధికారి రవీంద్రనాయక్

క్రోసూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి రవీంద్ర నాయక్ అన్నారు. క్రోసూరు పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు ఆయన హాజరయ్యారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పీవీ రమాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొత్తం 183 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోగా 62 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రిన్సిపాల్ అభినంద నలు తెలియజేశారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బందితో పాటు స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వీరాంజనేయులు, హెచ్‌ఆర్ కంపెనీ ప్రతినిధి రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల మందు తాగి ఇద్దరు ఆత్మహత్యాయత్నం

● ప్రియుడి మృతి.. ప్రియురాలు పరిస్థితి విషమం

గుంటూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వివాహేతర సంబంధం ఇద్దరి ప్రాణాల మీదకు తెచ్చింది. వివాహిత ప్రియుడు మోజులో భర్త, పిల్లలను వదిలేసి గడప దాటింది. తిరిగి ఇంటికి వెళ్లలేక ఇరువురు కలిసి జీవించలేక చివరకు బలవన్మర ణానికి యత్నించారు. ఈ ఘటనలో ప్రియుడు వేల్పూరి రాకేష్ (30) మృతిచెందగా ప్రియురాలు సంతోషి ప్రాణాపాయ స్థితిలో జీజీహెచ్‌లో చికిత్స పొందుతోంది. ఈ ఘటనకు సంబంధించి నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని బోస్‌నగర్‌కు చెందిన వెల్పూరి రాకేష్, సాయి అనే ఇరువురు బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇరువురికి వివాహాలు కాలేదు. తల్లిదండ్రులు వారి చిన్నతనంలోనే చనిపోయారు. అయితే రాకేష్ బేల్దారి పనులతో పాటు అప్పుడప్పుడు క్యాటరింగ్‌కు కూడా వెళ్తుంటాడు. ఈ క్రమంలో చీరాలలోని జాండ్రపేటలో గల చౌడేశ్వరి కల్యాణ మండపంలో సెక్యూ రిటీగా పనిచేస్తున్న నంగు సంతోషితో అతనికి పరిచయం ఏర్పడింది. అప్పటికే ఆమెకు వివాహమై భర్త, ఇరువురు పిల్లలు ఉన్నారు. రాకేష్, సంతోషిల మధ్య పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయం సంతోషి భర్తకు తెలియడంతో ఆమెను మందలించాడు. దాంతో 20 రోజుల క్రితం ఇరువురు ఇంటి నుంచి వచ్చేశారు. గుంటూరులోని లాడ్జిలో ఉంటున్నారు. వారి వద్ద డబ్బులు అయి పోవడంతో నాలుగు రోజుల క్రితం ఇంటికి బయలుదేరారు. భర్త పిల్లలను వదిలి వచ్చేసిన నేపథ్యంలో సంతోషి తిరిగి ఇంటికి వెళ్లడానికి భయపడింది. అంతేగాక ఇరువురు విడిపోయి ఉండడానికి ఇష్టపడలేదు. ఈ క్రమంలో ఇరువురు కలిసి చనిపోవాలని నిర్ణయించుకున్నారు. గత నెల 30వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో ఏటుకూరు బైపాస్ రోడ్డు సమీపంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద శీతల పానీయంలో ఎలుకల మందు కలుపుకొని తాగారు. భయపడిన సంతోషి వెంటనే 108కు ఫోన్ చేయడంతో ఇరువురిని 108 అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రాకేష్ మృతి చెందగా సంతోషి ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతోంది. సంతోషి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుడు రాకేష్ తమ్ముడు సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేవాతత్పరుడు పవన్‌కల్యాణ్

● జన్మదిన వేడుకల్లో మంత్రి అనగాని



కేక్ కట్‌చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సినీరంగంలో రారాజుగా వెలిగి.. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ తోటివారికి సహాయపడాలనే మంచి మనసుతో ముందుకు వెళుతున్న వ్యక్తి పవన్‌కల్యాణ్ అని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం పాతపట్నంలోని అంకమ్మచెట్టు సమీపంలో జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టిమహేష్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ 53వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రి అనగాని సత్యప్రసాద్ కట్‌చేశారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్‌కల్యాణ్ రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ పేదప్రజలకు సేవచెయ్యాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్ళుతున్నారన్నారు. అధికారం చేపట్టిన 14నెలల్లోనే గ్రామాల్లో సుమారు 4,500 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడపాటి శ్రీనివాసరావు, దేవగిరి శంకర్, మెండు సుబ్బారావు, కొలసాని రాము, అల్లంశెట్టి నరేష్, చంటి, గాదె వెంకటగిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో మెప్మా ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్ సక్సెస్ కావడంలో కీలక పథకమైన "స్త్రీ శక్తి" ఉచిత బస్సు పథకం సూపర్ సక్సెస్ అయిందన్నారు. దీనిలో తమ వంతుగా సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలపడానికి నియోజకవర్గస్థాయిలో మహిళలతో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళలు సభను జయప్రదం చేయాలని కోరారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పట్ల అన్ని ప్రాంతాల్లో ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తుందని, మెప్మా, వెలుగు సిబ్బంది ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు అమలు తీసుకువెళ్లాలని కోరారు. నియోజవర్గంలోని ప్రతి మహిళ ప్రభుత్వానికి అండగా నిలబడి స్త్రీ శక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ల నిర్మాణంలో లోపాలను గమనించాం

● మూడు రోజుల్లో సరిచేయాలని ఆదేశించాం ● ఏపీసీఆర్డీఏ కమిషనర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



నిబంధనల మేరకు రస్తు వేసి పైపులైను నిర్మాణం

గుంటూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనుల్లో జరుగుతున్న లోపాలపై చర్యలు తీసుకున్నట్లు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఒకటోతేదీన ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన 'పనికిరాని పనులు' వార్తా కథనంపై ఆయన స్పందించారు. రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి టెండర్ల ద్వారా పనులు చేపడతామని కమిషనర్ తెలిపారు. కాగా గతంలో మంజూరై ప్రస్తుతం అవసరం ఉన్న చోట తాగునీటి పైపలైన్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఆ పైపులైన్ల నిర్మాణంలో లోపాలను గుర్తించి వాటిని మూడు రోజుల్లో సరిచేయాలని సంబం ధిత కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. అయితే వార్తా కథనం వచ్చిన వెం టనే పైపులైన పనులను ఆపేయాలని కాంట్రాక్టర్లను ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. దీంతో పైపులైన అనుసంధాన పనులు ఆగిపోయాయి. మూడు కిలోమీటర్ల దూరంలో కృష్ణానది ఉండగా తమకు అధికమొత్తంలో సున్నం, క్లోరిన్ ఉన్న నీటిని ఎందుకు సరఫరా చేస్తున్నారో చెప్పాలని స్థానిక ప్రజలు సీఆర్డీఏ అధికారులను ప్రశ్నిస్తున్నారు. భూగర్భ జలాలు కాకుండా కృష్ణా జలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

50,840 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 53,093 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 50,840 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 9,971 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	10000	14200	334	10500	14300
నెంబరు. 5	10000	13400	నెంబరు. 5	10000	13500
273	10000	13600	273	10500	13800
341	10000	15300	341	11000	15500
4884	---	---	4884	10000	13500
సూపర్ 10	---	---	**ఏసీ స్పెషల్ వెరైటీ**		
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			తేజ	10000	15300
తేజ	10000	15400	బ్యాడిగి 355	10000	14500
షార్క్-1	----	----	దేవనూర్ డీలక్స్	10500	13500
బ్యాడిగి 355	10000	14600	ఆర్మూరు	---	---
దేవనూరు డీలక్స్	10000	13800	తాలుకాయలు	5000	7800
ఆర్మూరు	9800	12500			

నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉద్యోగ కల్పన

● ఎస్‌కేబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి

మాచర్ల రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాలలో ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 15నుంచి 45 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. వివరాలకు 7842747682ను సంప్రదించాలన్నారు.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆరు నెలలు జైలు శిక్ష

రూ.5వేలు జరిమానా

రాజుపాలెం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): బాలిక వెంట పడుతూ వేదిస్తున్న కేసులో ముద్దాయికి న్యాయస్థానం ఆరు నెలలు జైలు శిక్ష రూ.5 వేలు అపరాధ రుసుం విధించినట్లు ఎస్ఐ వేణుగోపాల్ తెలిపారు. కేసు వివరాలను ఇలా ఉన్నాయి. మండలంలోని అనుపాలెం గ్రామానికి చెందిన బాలికను స్కూల్‌కు వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన పిడతల శ్యామ్‌కుమార్ వేధిస్తున్నట్లు 2021 సెప్టెంబరు 9వ తేదిన రాజుపాలెం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన అప్పటి ఎస్ఐ అమీర్ విచారణ పూర్తిచేసి కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుపై ఎస్పీ కంచి శ్రీనివాసరావు, సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు, రూరల్ సీఐ కిరణ్, ఎస్ఐ వేణుగోపాల్ ప్రత్యేక శ్రద్ధ చూపి సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టడంతో జడ్జి షమీ పర్వీన్ సుల్తానా బేగం ముద్దాయికి శిక్ష విధించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బెల్లంకొండ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ సబ్‌స్టేషన్ పరిధిలో 33కేవీ, 11కేవీ లైన్‌ల మరమ్మతుల దృష్ట్యా బెల్లంకొండ, పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు బెల్లంకొండ ఏఈ డీ పవన్‌కుమార్ పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

4న చెపక్ తక్ర జిల్లా జట్ల ఎంపిక

సత్తెనపల్లి రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా చెపక్ తక్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు ఈనెల 4వ తేదీ గురువారం నందిగామ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్టు చెపక్ తక్ర జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, పీ శివరామ కృష్ణలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 871212 9398ను సంప్రదించాలన్నారు.

మోర్జంపాడు స్కూల్లో మొక్కల పెంపకం

మాచవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోర్జంపాడు ప్రాథమిక పాఠశాల, డీడబ్ల్యూ పాఠశాలలకు స్నేహహస్తాలు స్వచ్ఛంద సహకార సంస్థ సహాయంతో మంగళవారం మొక్కలు నాటారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, లెక్కల పుస్తకాలు, పెన్సిళ్లు తది తర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామిరెడ్డి స్నేహ హస్తాల సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ టీడీపీ నాయకులు పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నానో యూరియా, నానో డీఏపీలను వాడండి: ఏవో

నకరికల్లు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైతులు నానో యూరియాను, నానో డీఏపీలను పంటలకు పైపాటుగా పిచికారి చేసుకోవచ్చునని ఏవో కే దేవదాసు సూచించారు. దేచవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతులందరూ బుధవారం నుంచి నకరికల్లు పీఏసీఎస్‌లో, అన్ని రైతు సేవాకేంద్రాల్లో యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పొందవచ్చునని తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: ఏవో

క్రోసూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎరువుల విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో వీ వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎరువులను డీసీఎంఎస్, పీఏసీఎస్, ప్రైవేట్ డీలర్లు, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సరఫరా చేస్తున్నామన్నారు.

గర్భిణులు, బాలింతల కోసం కిల్కారి సేవలు

పెదకూరపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కిల్కారి ప్రోగ్రాం కార్యక్రమంపై మంగళవారం మండలంలోని 75 తాళ్ళూరు పీహెచ్‌సీలో జరిగింది. ఈ సందర్భంగా కిల్కరి ప్రోగ్రాం అధికారి రాజు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మొబైల్‌లో నంబరు సేవ్ చేసుకున్నట్లయితే కాల్ వచ్చినప్పుడు పూర్తి సమాచారం వినగలుగుతారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యామెలు గొండారెడ్డి, డాక్టర్ ఆదిత్య, పీహెచ్ఈఎన్ పీ దుర్గాకుమారి, హెచ్‌వీ జీహెచ్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

సత్తెనపల్లి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హోలీ ఫ్యామి లీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో మంగళవారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎలీబీయింగ్ ఔట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ విజేతలకు సర్టిఫికెట్లను అందించారు.

● అమరావతి: గుంటూరు జిల్లా తూములూరులో విద్యాభారతీ నిర్వహించిన గణిత విజ్ఞానమేళాలో స్థానిక శిశుమందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎనిమిది జిల్లాల స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.

పాఠశాల సమీపంలో వ్యర్థాలు

అమరావతి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అమరావతి బస్టాండ్ సమీపంలో నుంచి బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారికి ఇరువైపుల వ్యర్థపదార్థాలు, జంతువుల కళేబరాలు, పిచ్చిమొక్కలతో రహదారిపై వేస్తున్నారని.. ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తుందని విజయసాగర్‌బాబు కాలనీవాసులు పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

యంత్రాలు షెడ్డులోకి.. దోమలు ఇంట్లోకి

కారంపూడి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దోమకాటుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణకు ప్రభుత్వం వేలాది రూపాయలు వెచ్చించి మండలానికి 12 ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేయగా కొన్ని పంచాయతీల్లో మరమ్మతులు గురికాగా మరికొన్ని మూలనపడ్డాయి. దోమల వల్ల డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తున్నాయి. దోమలు నివారణకు కొనుగోలు చేసిన యంత్రాల్లో చాలా వరకు పంచాయతీల్లో లేకపోవడం గమనార్హం. వర్షాకాలం మొదలైనప్పటి నుంచి గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని అధికారులు ఆదేశాలిచ్చినా పంచాయతీ కార్యదర్శులు మాత్రం వారి ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్, లిక్విడ్‌లను సమ పద్ధతుల్లో వినియోగించకపోవడంతో యంత్రాలు మరమ్మతులకు గురైనట్లు తెలుస్తోంది. పంచాయతీల్లో వారంలో రెండుసార్లు ఫాగింగ్ చేయాల్సి ఉంటుంది. వర్షాకాల సీజన్ ప్రారంభంలో వీటిని ఎక్కువగా వినియోగం చేసినప్పుడే దోమలను నియంత్రించవచ్చు.

గ్రామాల్లో నెలలో ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయడం లేదు. ఒకసారి పిచికారీ చేసిన ఫొటోలనే ప్రతి నెలా వినియోగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గ్రామల్లో ఫాగింగ్ చేపట్టకపోవడతో దోమలలు స్వైర విహారం చేస్తున్నారు.



ఫాగింగ్ మిషన్

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

● శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్



డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా నకరికల్లులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

నకరికల్లు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నకరికల్లులో జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అన్నదానంలో కన్నా పాల్గొన్నారు. నకరికల్లులోని రంగా విగ్రహం వద్ద, వినాయకుని విగ్రహం వద్ద కన్నా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా పారిశుధ్య డస్ట్ బిన్‌లను పంపిణీ చేశారు. ఆయనతో పాటు కార్యక్రమంలో నాగోతు శౌరయ్య, బత్తిన శ్రీనివాసరావు, బత్తిన గంగయ్య, షేక్ అలీ బాషా, గోపిశెట్టి ఆంజనేయులు, కాసా వెంకటేశ్వర్లు, సాగి శ్రీను, ఆకుల పెద వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి వెంకటరావు, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాజకీయ రంగంలో నీతి, నిజాయితీ కలిగిన మహోన్నత వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని కాశిపాడులో జనసేన ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లా డుతూ ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో పవన్‌కల్యాణ్ పాలన చేస్తున్నారని.. కూటమి ప్రభుత్వం ఏర్పాటులో ఆయన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో మండల జన సేన అధ్యక్షుడు మల్లెల చలపతిరావు, మల్లెల మోహనరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, జనసేన నియోజకవర్గ నాయకులు రామకృష్ణ, శాఖమూరి చలపతి రావు, పత్తి శౌరీలు, మండల నాయకులు అర్తిమళ్ళ రమేష్, మద్దిరాల గంగాధర్, పరస తాళ్ళూరు సహకార సంఘం చైర్‌పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, నరుకుళ్ళపాడు సహకార సంఘం చైర్‌పర్సన్ భాష్యం జగదీష్, మండల నేతలు భాష్యం ఆంజనేయులు, డిస్ట్రిబ్యూ టరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మేదరమెట్ల సౌమిత్, మక్కెన సాగర్, నెల్లూరి మల్లిఖార్జున్, పరుచూరి పూర్ణచంద్రరావు, జనసేన నాయకులు కందుల లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో..

● మాచర్ల టౌన్: పట్టణంలో జనసేన పార్టీ నేతల ఆధ్వర్యంలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పవన్‌కల్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు జరిపారు. అనంతర పట్టణంలో బైకు ర్యాలీ జరిపారు. పార్క్ సెంటర్ వద్ద భారీ కేక్‌ను కట్ చేసి పులిహోర, బజ్జి పంపిణీ చేశారు. నేత్రదాన వారోత్సవాల్లో



పవన్ జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

భాగంగా డాక్టర్ కేపీ చారి ఆధ్వర్యాన జనసేన నేతలు, కార్యకర్తలు నేత్రదానం చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

● విజయపురిసౌత్: స్థానిక జనసేన అధ్యక్షుడు రాహుల్ ఆధ్వర్యాన పవన్‌కల్యాణ్ చిత్రపటంతో ర్యాలీ జరి పారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు, టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, రాజు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల: పట్టణంలోని సాయి వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ నేతలు పండ్లు పంపిణీ చేశారు. తుమ్మలచెరువులోని వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, మునగా వెంకట్ తదితరులు పాల్గొన్నారు. జడ్పీహైస్కూల్ బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యాన జరుగుతున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ దూదేకుల ఖాసింబీ తదితరులు పాల్గొన్నారు.

● అచ్చంపేట: అచ్చంపేటలోని సాయిబాబా కల్యాణ మండపంలో 40మందికి పైగా జనసేన కార్యకర్త లు రక్తదానం చేశారు. సత్తెనపల్లికి చెందిన సత్య బ్లడ్ సెంటర్ ఆధ్వ ర్యంలో డాక్టర్ జయహరీష్ ఆధ్వర్యంలో 40యూనిట్ల రక్తాన్ని సేకరిం చారు. ఆంజనేయుడి విగ్రహసెంటర్లో పవన్‌కల్యాణ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మట్టం వీరభద్రరావు, టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్, అచ్చంపేట పీఏసీఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

● బెల్లంకొండ: బెల్లంకొండ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన మండల అధ్యక్షురాలు తోట రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగి రెడ్డిపాలెంలో పగడాల హరీష్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం, రక్తదాన శిబి రం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కన్నా రజని హాజరయ్యారు.

● దుర్గి: స్థానిక బస్టాండ్ సెంటర్లో కూటమి నేతలు భారీ కేక్‌ను కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పులి హరి, తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి, బీమా అమరయ్య, కటకం భవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు: మండలంలోని పాటిబండ్లలో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను టీడీపీ మండ ల నాయకులు అర్తిమళ్ళ రమేష్, గ్రామ అధ్యక్షుడు ఏరువ బాలిరెడ్డితో కలసి కేక్‌ను కట్ చేశారు.

● మాచవరం: వేమవరంలో జనసేన మండల అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలసి అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. కేక్ కట్ చేసి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

● రాజుపాలెం: మండలంలోని రాజుపాలెం, బీరవల్లిపాయ, దేవరంపాడు, అంచులవారిపాలెం తదితర గ్రామాల్లో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపాలెంలో మండల అధ్యక్షులు తోట నరసయ్య ఆధ్వర్యంలో కోళ్లూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పవన్ కల్యాణ్ గోత్రం నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కూటమి నేతలకు పంచిపెట్టారు. బీరవల్లిపాయ గ్రామ సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి, జక్క రాము తదితరులు రక్తదానం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు ఘన నివాళి



వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారికి అన్నదానం చేశారు.

● పిడుగురాళ్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరై వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదాల కిరణ్, సుబ్బారెడ్డి, వెన్నా శ్రీనివాసరెడ్డి, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● గురజాల పట్టణంలోని జీబీసీ కాలనీలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెబీఎస్ ప్రగతి, కర్రా గిరిబాబు, ఇజ్రాయేల్, కోట చందు, కలకండ సందీప్, సంపత్ అబ్రహం, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

● అమరావతిలో గంటలమ్మచెట్టు వద్ద మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



పిడుగురాళ్లలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

● నకరికల్లు మండలం కుంకలగుంట, నకరికల్లు, దేచవరం, చల్లగుండ్ల గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు వైసీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● సత్తెనపల్లి పట్టణంలోని శాఖా గ్రంథాలయం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయ భాస్కర్‌రెడ్డి, వైసీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైభవంగా వినాయక నిమజ్జనం

సత్తెనపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహాలను మంగళవారం భక్తులు ఊరేగింపుగా గుంటూరు రోడ్డులో ఉన్న ఎన్ఎస్‌పీ కాలువ వద్దకు తీసుకు వచ్చి నిమజ్జనం చేశారు. అన్నదానం జరిగింది. ● బెల్లంకొండ మండలంలోని మాచాయపాలెం, చండ్రాజుపా లెం, కందిపాడు గ్రామాల్లో టీడీపీ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను డప్పు వాయిద్యాలతో నిమజ్జనానికి తరలించారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ● విజయపురిసౌత్: గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక డౌన్ మార్కెట్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాగర్ క్యాంపు, ప్రాజెక్ట్ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ స్థానిక నాయ కులు బొల్లా వెంకటేశ్వర్లు, అప్పారావు, మైలపల్లి అప్పలరాజు, ఎ.వెంకటేశ్వర్లు, కట్టా రాజు పాల్గొన్నారు.

విద్యాగణపతి అలంకరణలో గణనాథుడు

మాచర్ల టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతూరు రామాలయం వీధిలో సీతారామ గణేష్ సేవ కమిటి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన మండపంలో గణనాథునికి ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నారు. మంగళవారం స్వామి వారిని విద్యాగణపతిగా అలంకరించారు. భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



మాచర్లలో విద్యాగణపతి అలంకరణ



పేద విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం

మేడికొండూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి మండలం భృగుబండకు చెందిన పేద విద్యార్థిని జి.మౌనికకు స్ఫూర్తి ఫౌండేషన్ అండగా నిలిచింది. సిరిపురంలోని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ మంగళవారం 80వేల చెక్కును అందించారు. ఎంసెట్‌లో మంచి ర్యాంకుతో వీవీఐటీ కళాశాలలో ఉచిత సీటు సాధించింది.

ఎస్సీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ



అట్రాసిటీ కేసుపై విచారణ చేస్తున్న డీఎస్పీ హనుమంతరావు

పెదకూరపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పెదకూరపాడులో వెలసిల రత్నబాబు పై అదే గ్రామానికి చెందిన షేక్ ఆసిఫ్ మరో ముగ్గురు కులం పేరుతో దూషించి కొట్టాడనే విషయంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం పై సత్తెనపల్లి డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు మంగళవారం పెదకూరపాడు వచ్చి విచారణ నిర్వహిం చారు. ఆయన వెంట ఎస్ఐ గిరిబాబు తదితరులు ఉన్నారు.

తండ్రీ, కొడుకుల మృతితో కుంకలగుంటలో విషాదం

నకరికల్లు(కుంకలగుంట) సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మేరికపూడి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి చెందడంతో కుంకలగుంటలో తీరని విషాదం నెలకొంది. ఈ ప్రమాదం ఆ కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన రుసుం వెంకటేశ్వర్లు అలియాస్ బుజ్జి అతని భార్య పార్వతి, కుమారుడు భార్గవ్ మేరికపూడిలో పొలం పనులకు వెళ్లారు. మంగళవారం తండ్రి కొడుకులు ఇద్దరు బ్యాంకులో పని ఉందని బైక్‌పై బయలుదేరి ఆర్టీసీ బస్సు ఢీకొనటంతో మృతి చెందారు. జీవనోపాధి కోసం ఉన్న ఊరుని వదిలి తండ్రీ కొడుకులిద్దరూ చనిపోవడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.

గిరిజన సంక్షేమ గురుకులానికి టెండర్లు పూర్తి

● రూ.కోటి 10 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రెంటచింతలలో గిరిజన సంక్షేమ గురుకులం నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే నిర్మాణ పనులకు భూమి పూజ చేశారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో ఫోన్‌లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ పథకం కింద రూ.4 కోట్ల 10 లక్షల 90 వేలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. మిట్టగుడిపాడు కేజీబీవీ ఎదురు 447/3 సర్వే నెంబర్‌లో 5 ఎకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారు లు గిరిజన సంక్షేమ గురుకులానికి స్వాధీనం చేశారన్నారు. ఇప్పుడు న్న ఎస్టీ హాస్టల్‌ను 2016లో గురుకులంగా మార్చారని ఇరుకు గదుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల నూతన భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పూనుకుందన్నారు. వెల్దుర్తి, బెల్లంకొండవారిపాలెంలో రూ.కోటి 10లక్షలతో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులు శరవేగంగా జరు గుతున్నాయన్నారు. రెంటచింతలలోని రేగులమాణ్యంలో నివశించే ఎస్టీ(చెంచు,యానాది)లకు పీఎం సన్మాన్ పథకం కింద గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకుంటే రూ.3.39లక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తాయని ఎమ్మెల్యే చెప్పారు.

వరదతో నీట మునిగిన పుష్కరఘాట్‌లు



వరద ప్రభావంతో నీటమునిగిన ధ్యానబుద్ధ పుష్కరఘాట్

అమరావతి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి ఎగువ నుంచి వస్తున్న వరద ప్రభావంతో అమరావతిలోని పుష్కరఘాట్‌లు నీట మునిగాయి. 15రోజుల నుంచి కృష్ణా నదిలో నీటిమట్టం భారీగా పెరిగి నాలుగు అడుగులు తగ్గుతూ పెరుగుతూ ఉంది. వారం రోజుల నుంచి వినాయక నిమజ్జనం అమరావతిలో ప్రారంభం కావడంతో వినాయక విగ్ర హాలను క్రేన్‌ల సాయంతో పడవల ద్వారా నదిలోకి తీసుకెళ్లి నిమజ్జనం చేస్తున్నారు. గతంలో విగ్రహాల వెంట వచ్చిన భక్తులు నదిలో స్నానంచేసి తిరిగి వెళ్లేవారు. ప్రస్తుతం వరద ప్రభావంతో ఘాట్‌లు నీటమునగడంతో రెవెన్యూ, పోలీసు అధికారులు తీసుకున్న భద్రతా చర్యల్లో బాగంగా భక్తులను నదిలోకి వెళ్లకుండా ఆపివేస్తున్నారు. దీంతో కాళ్లు కడుక్కొని వెళ్లదామనుకున్నా వారికి నిరాశ మిగులుతుంది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● డీఎంహెచ్‌వో రవి



అధికారులకు సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌వో రవి

దుర్గి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో రవి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలను ఆయన సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జ్వరం, జలుబు, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు విస్తృతంగా ఉన్నాయని, వీటికి సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు సుదర్శన్, పూజిత, భానుప్రకాష్, సైదులు, హెచ్ఈ శ్రీనివాసరావు, సీహెచ్‌వో కల్పన, నాగార్జున, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గురజాల తహసీల్దార్‌గా దుర్గేశ్వరరావు



గురజాలటౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గురజాల మండల తహసీల్దార్‌గా దుర్గేశ్వరరావు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా బాధ్యతలు నిర్వహిస్తూ రాజుపాలెం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా వ్యవహరించి ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు.

అందుకూరులో మధ్యాహ్న భోజనం తనిఖీ



అందుకూరు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న ఎంఈవో- 1 కృష్ణ, ఎంఈవో- 2 గణేష్

క్రోసూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని అందుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంఈవోలు కృష్ణ, గణేష్‌లు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం తయారు చేయటంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వారు సూచించారు. ఉపాధ్యాయులు ఎప్ప టికప్పుడు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలన్నారు. మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయులు వారి వెంట ఉన్నారు.

ఆలిండియా కరాటే పోటీలకు లక్ష్మీరోహితారెడ్డి

● ఎమ్మెల్యేలు జూలకంటి, యరపతినేనిలు హర్షం



సౌత్ జోన్ కరాటే పోటీలో బంగారు పతకాన్ని సాధించిన గొంటు లక్ష్మీరోహితారెడ్డి

రెంటచింతల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గత నెల 31న బెంగళూరులో నిర్వహించిన 4వ సౌత్ ఇండియా జోనల్ కరాటే పోటీలో రెంటచింతలకు చెందిన గొంటు లక్ష్మీరోహితరెడ్డి బంగారు పతకాన్ని సాధించినట్లు కోచ్ నవీన్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. అండర్ 14 విభాగంలో రోహితారెడ్డి బెంగళూరులోని కోరుమంగళ ఇండోర్ స్టేడియం నిర్వహించిన ఈ పోటీల్లో దక్షిణాది రాష్ట్రాల నుంచి 24 మంది పాల్గొన్నారు. వారిలో లక్ష్మీరోహిత్ రెడ్డి ప్రథమ శ్రేణిలో నిలిచారు. కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించడంపై గురజాల, మాచర్ల ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శిల్పారామం చైర్మన్ చేర్రెడ్డి మంజులారెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ సీనియర్ నేత గొంటు ఆదిరెడ్డి మనవరాలే లక్ష్మీరోహితారెడ్డి.. ఆమె హైదరాబాద్‌లోని ఓ స్కూల్లో 9వ తరగతి చదువుతోంది.

విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

దుర్గి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దుర్గి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు మాచర్ల పట్టణంలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. ఐటీ విభాగానికి సంబంధించిన పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముజిబుర్ రెహ్మాన్, ఉపాధ్యాయుడు ఏడుకొండలు, విద్యార్థులు పాల్గొన్నారు.



రైళ్లల్లో... సీసీ కెమేరాల నిఘా

● ఏర్పాటుకు సన్నాహాలు ● చోరీలకు చెక్ పెట్టే దిశగా చర్యలు

సత్తెనపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రైలు ప్రయాణం అంటే ఇటీవల ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. దుండగులు రైల్లో ప్రయాణిస్తూ ఏదో ఒక సిగ్నల్ వద్ద ఆపిన వెంటనే చోరీ చేసి ఉడాయిస్తున్నారు. కిటికీల పక్కన ఉంటే ప్రయాణీకుల మెడలోని బంగారు ఆభరణాలను లాగేస్తున్నారు. ఇటీవల పిడుగురాళ్ళ, పొందుగుల వద్ద రైళ్ళను సిగ్నల్ వద్ద ఆపి వేసి ప్రయాణీకుల మెడలోని బంగారు ఆభరణాలను దొంగలు అపహరించుకు వెళ్ళిన సంఘటనలు జరిగాయి. రైల్వే ప్రొడక్షన్ ఫోర్స్, రైల్వే పోలీసులు గస్తీ తిరుగుతున్నా చోరీలకు అడ్డుకట్ట పడలేదు. వీటిని దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లకు రైల్వే ఉన్నతాధికారులు సన్నద్ధమవుతున్నారు. రైల్వే శాఖ ప్రతి భోగీలో సీసీ కెమేరాల ఏర్పాటుకు ఇప్పటికే సన్నాహాలు చేస్తున్నారు.

సీసీ కెమేరాల ఏర్పాటుకు సన్నాహాలు

రైళ్ళల్లో చోరీలకు చెక్ పెట్టే దిశగా రైల్వే శాఖ భోగీల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయనుంది. వాటిని పర్యవేక్షించేందుకు రైలులో ఒక భోగీలో సాంకేతిక నిపుణులు ఉంటారు. అనుమానం వచ్చినప్పుడు తనిఖీలు చేస్తుంటారు. భోగీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసు సిబ్బందికి సమాచారం చేరవేస్తారు. వారు ఆ భోగీలోకి వెళ్ళి అనుమానితులను విచారించే అవకాశం ఉంటుంది. మరి కొంత మంది గంజాయి, ఇతర ప్రమాదకర వస్తువులను భోగీలో ఉంచి మరొక భోగీలో ప్రయాణిస్తుం టారు. గంజాయిని పోలీసులు పట్టుకున్నా అసలైన దుండ గులు తప్పించుకుంటున్నారు. ఇలాంటి వాటికి కూడా సీసీ కెమేరాలతో చెక్ పెట్టవచ్చు. ప్రతి భోగీలో సీసీ కెమేరాలు ఏ ర్పాటు చేస్తే దొంగలను పట్టుకొనే వీలుంటుంది. చోరీలు కూడా తగ్గుముఖం పడతాయి. రైళ్ళలో ఇప్పటికే బీట్లు పెంచారు.

బోర్డులకే పరిమితమైన.. యువ క్లినిక్స్

◆ పలు రకాల సేవలకు దూరం



వేమూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : భారతదేశంలో కౌమర దశలో ఉన్న వారు (10-19 సంవత్సరాలు) మొత్తం దేశ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటారని సర్వేలు తెలుపుతున్నాయి. వీరిని దృష్టిలో పెట్టుకుని భారత దేశ ప్రభుత్వం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రధానంగా కౌమార దశలో ఉన్న వారి ఆరోగ్యం కోరుకునే ప్రవర్తనను ప్రభావితం చేసేందుకు యువ క్లినిక్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్లినిక్స్ ద్వారా కౌమర దశలోని యువతీ యువకులకు అనేక రకాల సేవలు అందించేందుకు గాను పీహెచ్‌సీల పరిధిలోని, డాక్టర్‌తో పాటు కొందరు ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అయితే ఈ కేంద్రాలలో సంబంధించిన బోర్డులు కనపడతాయి కానీ వాటి సేవలు మాత్రం యువతీ యువకులకు చేరువ కావడం లేదు. కొన్ని కేంద్రాలలో బోర్డులు కూడా లేని పరిస్థితి ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఆలోచనలకు తిలోదకాలు ఇవ్వడం అయ్యింది. ప్రధానంగా కౌమర ప్రత్యుత్పత్తి లైంగిక ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వారానికి ఒకరోజు సంబంధించిన సేవలను అందించాల్సి ఉంది. శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా కమ్యూనికేషన్ ప్రవర్తన మార్పు కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు రూబెల్లా నివారణకు రూబెల్లా వ్యాక్సిన్ కౌమార దశలోని బాలికలకు ఇవ్వాల్సి ఉంది. ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయాలి కానీ ఈ ప్రక్రియలు ఏ మాత్రం కొనసాగడం లేదు. ఈ సేవల ద్వారా ప్రధానంగా బాల బాలికల శారీరక పెరుగుదల సమస్యలపై కౌన్సెలింగ్ సేవలు నెలసరి శుభ్రతపై అవగాహన కల్పించాల్సి ఉంది. పోషక ఆర్థిక ఆవశ్యకత మీద అవగాహన సేవలు అందించడంతో పాటు గర్భనిరోధక పద్ధతుల ద్వారా అవగాహన జీవన నైపుణ్యాల మీద అవగాహన కల్పిస్తూ ధూమపానం, మద్యపానం మానడానికి సలహాలు ఇవ్వడం, ఉన్నత స్థాయి ఆసుపత్రులలో అందించే చికిత్సలు అవసరమైనటు వంటి కౌమారులకు రిఫెరల్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. వీటిలో ఏ ఒక్క సేవ కూడా లేకపోవడం దీని అమలుపై ఉన్నతాధికారులు కూడా దృష్టి పెట్టకపోవడం వల్ల యువతీ యువకులకు ఈ సేవలు అసలు అందడం లేదు. ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో యువ క్లినిక్ బోర్డులు మాత్రం కనబడుతున్నాయి. వాటి సేవలు మాత్రం కొనసాగడం లేదు. ఇప్పటికైనా వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి కేవలం బోర్డులకే పరిమితం కాకుండా సంబంధించిన సేవలను దరికి చేర్చే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన యువ క్లినిక్ బోర్డు



పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు భూమిపూజ స్థలంలో జర్మన్ వాటర్ ప్రూఫ్ టెంట

నేడు రాజధానిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి భూమిపూజ

హాజరుకానున్న మంత్రి లోకేశ్

తుళ్లూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని రాజధాని అమరావతిలోఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి తుళ్లూరు పెదపరిమి మధ్యలో బొమ్మల రోడ్డు వద్ద 6.8 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. బుధవారం ఉదయం 10.30 గంటలకు మంత్రి నారా లోకేశ్ పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేయనున్నారు. భవిష్యత్‌తరాలకు స్ఫూర్తిదాయకంగా పొట్టి శ్రీరాములు మొమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 58 అడుగుల విగ్రహంతో పాటు మ్యూజియం, ఆడిటోరియం, స్మృతివనం నిర్మాణం చేయ నున్నారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని విగ్రహ ప్రారంభోత్సం చేసేలా పనులు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

స్త్రీశక్తి కిటకిట

● ఆర్టీసీలో పెరుగుతున్న మహిళా ప్రయాణికులు
● గతంలో రోజుకు లక్షా 20వేలు ఉంటే ప్రస్తుతం లక్షా 40వేలకు పెరిగిన వైనం

గుంటూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన స్త్రీ శక్తి పథకంతో ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. రోజువారీ లెక్కన చూస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు 20 శాతంపైగా పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో గుంటూరు జిల్లా పరిధిలో రోజువారీ లక్షా 20 వేల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో వివిధ ప్రాంతాలకు గమ్యస్థానాలకు చేరుతుంటే ప్రస్తుతం ఆ సంఖ్య కాస్త లక్షా 40వేలకు చేరినట్లు గుంటూరు జిల్లా ప్రజారవాణాధికారి (డీపీటీవో) సీహెచ్ విమల తెలిపారు. విభజిత గుంటూరు జిల్లా పరిధిలో గుంటూరు-1, 2 డిపోలతో పాటు మంగళగిరి, తెనాలి, పొన్నూరు డిపోలున్నాయి. ఆయా



ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో మహిళా ప్రయాణికుల కోలాహలం

డిపోల పరిధిలో రోజువారీగా మహిళా ప్రయాణికుల సంఖ్య గతంలో లక్షా 20వేల మంది వరకు మహిళలు తమ తమ గమ్యస్థానాలకు చేరేవారు. అది కాస్త స్త్రీ శక్తి పథకం అమల్లోకి రావటంతో మహిళా ప్రయాణికుల తాకిడి ఎక్కువగా పెరిగిందని చెబుతున్నారు. ఇక పల్లెవెలుగు బస్సుల్లో సాధారణ టిక్కెట్ల కంటే జీరో ధర టిక్కెట్లే అత్యధికంగా ఉంటున్నాయి. ఇక బాపట్ల జిల్లా పరిధిలోకి బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి డిపోల పరిధిలో కూడా మహిళా ప్రయాణికుల రద్దీ రోజువారీగా పెరుగుతోంది. వాస్తవానికి బాపట్ల పరిధిలో అత్యధికంగా పల్లె వెలుగు సర్వీసులున్నాయి. దాంతో మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా అత్యధికంగా నమోదవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలానే నరసరావుపేట కేంద్రంగా ఉన్న పల్నాడు జిల్లా పరిధిలో నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ డిపోల పరిధిలో కూడా రోజువారీ మహిళా ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగినట్లు అధికారులు గణాంకాలతో విశ్లేషిస్తున్నారు. ఇక ఆదివారం, పండుగల వంటి శెలవు దినాల్లో మహిళల రద్దీ మరింత అధికంగా ఉంటోందని చెబుతున్నారు.

రద్దీకి అనుగుణంగా ట్రిప్పులు పెంచుతున్నాం: డీపీటీవో విమల

మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సర్వీసులు ఏర్పాటు చేస్తున్నాం. స్త్రీ శక్తి పథకం అమల్లో ఎక్కడా ఎటువంటి సమస్యల్లేవు. పొన్నూరు ప్రాంతంలో ట్రిప్పులు పెంచాలని విజ్ఞప్తులు వచ్చాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఇక రాజధాని ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాలకు ఇబ్బందుల్లేకుండా సర్వీసులు రాకపోకలు సాగిస్తున్నాయి.

తురకపాలెంలో వైద్య శిబిరాల నిర్వహణ

● మట్టి, నీటి నమూనాల సేకరణ

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో ప్రబలిన జ్వరాలను కట్టడి చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి గ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహించారు. ప్రమాదకరమైన గ్రామంలో ఉచిత వైద్య శిబిరంతో పాటు ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారు. 15 రోజుల పాటు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు ఈ వైద్య శిబిరాలు జరుగుతాయి. జ్వరం, ఆయాసం, దగ్గు ఉన్న వారు ఈ శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారులు కోరారు. ఈ వైద్య శిబిరాల్లో సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, జనరల్ మెడిసిన్, సైకియాట్రిస్టులు గ్రామస్తులకు వైద్యపరీ క్షలు నిర్వహిస్తారు. గ్రామంలో మొత్తం 2200 మందికి వైద్యపరీక్షలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పదుల సంఖ్యలో మరణాల వల్ల గ్రామస్తుల్లో భ యాందోళనల నేపథ్యంలో సైకియాట్రిస్టులను కూడా రంగంలోకి దించి వారికి కౌన్సెలింగ్ సేవలు ఇప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. తురకపాలెంలో మెలియోయిడోసిస్ జ్వరాలు ప్రబలినట్లు అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో జ్వర బాధితుల నుంచి బ్లడ్ కల్చర్ పరీక్షలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మైక్రోబయాలజీ వైద్యనిపుణులు ఈ శిబిరాల్లో రక్తనమూనాలు సేకరిస్తున్నారు. ఈ జ్వరాలకు కారణమయ్యే బర్కల్డేరియా సూడోమల్లీ మట్టిలో, నీటిలోనూ ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని సాయిల్ టెస్ట్, వాటర్ శాంప్లింగ్ టెస్ట్‌లు చేపట్టారు. వీటిని గుంటూరు వైద్య కళాశాల ల్యాబ్‌లో పరీక్షిస్తారు.



తురకపాలెంలో రోగుల నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్యబృందం

సబ్ జూనియర్స్‌లో సత్తాచాటిన వేటపాలెం ఎడ్లు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు మెమోరియల్ ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రత్తిపాడులో రసవత్తరంగా సాగుతున్నాయి. గత నాలుగు రోజులుగా ప్రత్తిపాడులో వివిధ విభాగాలలో ఈ ఎడ్ల బండలాగుడు పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక ఎడ్ల జతలు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. మంగళవారం జరిగిన సబ్ జూనియర్స్ విభాగంలో బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెంకు చెందిన అత్తోట శిరీష చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్లు 3836.8 అడుగులు దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. తెలంగాణా రాష్ట్రం రంగారెడ్డికి చెందిన డీ రోహన్‌బాబు ఎడ్లు 3635 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానం, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం గొట్టిపాడు గ్రామానికి చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్లు 3600 అడుగుల దూరం లాగి తృతీయ స్థానం సాధించాయి. విజేతలకు తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేతుల మీదగా నగదు బహుమతి అందజేశారు. అనంతరం సీనియర్స్ విభాగం పోటీలను తెనాలి శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నార్నె శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, వెలివెల్లి సుబ్బారావు, పమిడి అంజియ్య చౌదరి, మార్కెట్ యార్డు డైరెక్టర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



విజేతకు రూ.45 వేలు నగదు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యేలు శ్రావణ్ కుమార్, రామాంజనేయులు, చిత్రంలో వడ్రాణం హరిబాబు

ఇక పక్కాగా.. రేషన్ లెక్క

ప్రత్యేక యాప్‌తో అవకతవకలకు చెక్

సత్తెనపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువుల లెక్కలు ఇక పక్కాగా ఉండనున్నాయి. ప్రత్యేక యాప్‌తో అవకతవకలకు చెక్ పడనుంది. పౌర సరఫరాల శాఖ రేషన్ షాపుల ప్రక్షాళన దిశగా పలు చర్యలు తీసుకుంటోంది. ఎఫ్‌పీఎస్ ఇన్‌స్పెక్షన్ పేరిట ప్రత్యే క యాప్‌ను ఇటీవల ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. సరుకుల పంపిణీలోని అక్రమాలను నిరోధించేందుకు ఈ యాప్ పని చేస్తుంది. పౌర సరఫరాల శాఖలోని అధికారులు, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఏఎస్‌వో, డీఎస్‌వో, ఆర్డీవో, జేసీ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వరకు ఈ యాప్ సాయంతో రేషన్ దుకాణాల్లోని సరుకులను ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చు. ఈ నెల 15వ తేదీ వరకు రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుంది. 15 నుంచి 25వ తేదీ వరకు పంపిణీ ఉండదు. తిరిగి 25వ తేదీ నుంచి ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ జరుగుతుంది. నెల లో ఏ రోజైన రేషన్ షాపుల్లో తనిఖీ చేసే అధికారం అధికారులకు ప్రభుత్వం కల్పిం చింది. 15 నుంచి 20వ తేదీల మధ్య పంపిణీ చేయకున్నా.. దుకాణాల్లో నిల్వ, కార్డుదా రుల వివరాలను తనిఖీ చేయవచ్చు. మ్యాన్యువల్ విధానంలో తప్పుల సర్దుబాటుకు ఇన్నాళ్లు ఆస్కారం ఉండేది. ప్రస్తుతం అధికారులు చౌక దుకాణాలకు వెళ్లిన వెంట నే అక్కడ వివరాలను.. యాప్‌లో ఉన్న ఆన్‌లైన్ వివరాలతో సరి పోలుస్తున్నారు. తేడాలుంటే అక్కడికక్కడే చర్యలు తీసుకుంటున్నారు. తనిఖీల సమయంలో కార్డుదారులతో మాట్లాడి, అభిప్రాయాలను కూడా యాప్‌లో నమోదు చేస్తున్నారు. సరుకుల పంపిణీలో తూకం సక్రమంగా ఉందా.. లేదా వివరాలను తెలుసుకుంటారు.

యుగంధర్ కళాకృతులు అద్భుతం

● ఏఎన్‌యూ వీసీ ఆచార్య గంగాధరరావు

ఏఎన్‌యూ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చివరి సంవత్సరం విద్యార్థి కే యుగంధర్ రూపొందించిన కళాకృతులు అద్భుతంగా ఉన్నాయని ఏఎన్‌యూ ఉపకులపతి ఆచార్య కే గంగాధరరావు అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం ఆవరణలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ గ్యాలరీలో కళాకృతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆర్కిటెక్చర్, డిజైన్ వంటి రంగాలకు సాంస్కృతిక వారసత్వానికి చిత్రకళే మూలమని పేర్కొన్నారు. యుగంధర్ చేసిన కళాకృతులు వీటికి దర్పణం పడుతున్నాయని అన్నారు. విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య రత్న షీలామణి మాట్లాడుతూ యుగంధర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఈ ఎగ్జిబిషన్లో యుగంధర్ వివిధ మాధ్యమాలతో చేసిన 32 కళాకృతులను, శిల్పాలను ప్రొగ్రెస్స్ ఆఫ్ థాట్స్ పేరుతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సురేష్ కుమార్, డిపార్ట్మెంట్ అధ్యాపకులు పీ దేవకాంత్, పీ శ్రీనివాసరావు, బీ శేఖర్ బాబు, బీ జాన్ రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏఎన్‌యూ విద్యార్థి యుగంధర్ రూపొందించిన కళాకృతులను తిలకిస్తున్న ఉపకులపతి గంగాధరరావు, రెక్టార్ ఆచార్య రత్న షీలామణి తదితరులు

నిర్ణయాలపై.. నీలినీడలు

(5వ పేజీ తరువాయి)

రూ.కోట్లు కుమ్మరించి కొత్తవి కొనుగోలు చేశారు. ప్రొసీడింగ్ 316 ప్రకారం 2025 జనవరి 9న జరిగిన బడ్జెట్ సమావేశంలో వీసీతో పాటు భౌతికంగా ఇద్దరు, మరో ఇద్దరు అధికారులు జూమ్‌లో హాజరయ్యారు. తీర్మానం 10505 ప్రకారం సిబ్బంది ఉద్యోగోన్నతలకు సంబంధించి 2025 మే 12న జరిగిన సమావేశంలో ఇద్దరు భౌతికంగా, ముగ్గురు సభ్యులు జూమ్‌లో హాజరయ్యారు. ఇలా ప్రతి సమావేశం కోరం లేకుండానే జరగ్గా రిజిస్ట్రార్ పేరును కూడా మెంబర్‌గా చూపించి తీర్మానాలు రికార్డు చేశారు.

అన్నీ రద్దయ్యేవే..

విశ్వవిద్యాలయ చట్టం ప్రకారం బోర్డు ఏర్పాటు చేసే అత్యవసర, సాధారణ సమావేశాలకు అధ్యక్షుడి సహా ఆరుగురు సభ్యులు ఉండాలి. 2024-2025 మధ్య సుమారు 100 మందికి సీనియర్ సైంటిస్టులుగా, అసోసియేట్ సైంటిస్టులుగా ఉద్యోగోన్నతులు ఇచ్చారు. కొంతమంది సాంకేతిక సిబ్బంది సర్వీస్ ను క్రమబద్ధీకరించి జీతాలు పెంచారు. ఈ నిర్ణయాలన్నీ సక్రమం కాదన్న ప్రచారంతో గొడవ మొదలైంది.

వీడని వరద

(5వ పేజీ తరువాయి)

స్థాయికి కూడా చేరింది. లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరడంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు కూడా అధికారులు తరలిస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి వరద పోటె త్తుతోంది. శ్రీశైలం నుంచి సాగర్‌కు 3,03,644 కూస్యెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయం నిండు కుండలా మారింది. దీంతో మంగళవారం మధ్యాహ్నం వరకు 26 గేట్లు ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు ఆ తర్వాత 18 క్రస్ట్‌గేట్లకు పరిమితం చేశారు. మంగళవారం సాయంత్రానికి సాగర్‌కు ఇన్‌ఫ్లో 1,89,344 క్యూసెక్కులు ఉండగా, ఔట్‌ఫ్లో 1,89,344 క్యూసెక్కులు ఉంది. ఇంకొన్ని రోజులు సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతుందని జలవనరుల శాఖ అంచనా వేస్తోంది. జలాశయంలో పూర్తి స్థాయి సామర్థ్యం 312.04 టీఎంసీలకు 299.74 టీఎంసీలు నిల్వ ఉంది. సాగర్ నుంచి క్రస్ట్ గేట్ల ద్వారా 2,25,106, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 33,130, కుడి, ఎడమకాల్వకు కలిపి మొత్తంగా 2,75,492 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

- సత్రశాల టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుండడంతో 8 రేడియల్ క్రస్ట్ గేట్లను 3.5 మీటర్ల మేర ఎత్తి పులిచింతలకు 1,43,704 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు చెప్పారు. వరద ప్రవాహం తగ్గడంతో మంగళవారం రాత్రి నుంచి రెండు యూనిట్ల ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించామన్నారు.
- పులిచింతలలో మంగళవారం 37.45 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 2,36,450 క్యూసెక్కుల నీరు చేరుతుండగా 1,46,319 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

29 రోజులు నీటి విడుదల

జూలై 29 నుంచి మంగళవారం వరకు చూస్తే సాగర్ జలాశయం నుంచి 29 రోజులు నీటిని విడుదల చేశారు. జూలై 29న నీటి విడుదల ప్రారంభించగా ఆగస్టు 2 వరకు కొనసాగింది. ఆ తర్వాత 8 రోజులు గేట్లను బంద్ చేశారు. మళ్లీ ఆగస్టు 11 నుంచి ప్రారంభమైన నీటి విడుదల కొనసాగుతోంది. ఇప్పటి వరకు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 11,35,133 క్యూసెక్కులు(98.70 టీఎంసీలు) నీటిని విడుదల చేశారు. స్పిల్‌వే ద్వారా 57,26,739 క్యూసెక్కులు(497.97 టీఎంసీలు) నీటిని విడుదల చేశారు. కుడి కాల్వకు 3,04,000 క్యూసెక్కులు(26.43 టీఎంసీలు) నీటిని ఇప్పటి వరకు విడుదల చేశారు. గత నెల 20న రికార్డు స్థాయిలో 4.61 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

ప్రకాశం బ్యారేజి నుంచి 3.37 లక్షల క్యూసెక్కులు

తాడేపల్లిటౌన్ : పులిచింతల ప్రాజెక్టుతో పాటు ప్రకాశం బ్యారేజి ఎగువన ఉన్న కీసర, మున్నేరు, వెలగలేరు వాగుల నుంచి మంగళవారం 3 లక్షల 52 వేల 772 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదైనట్లు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం నమోదు అవుతుండగా దిగువకు 3 లక్షల 37 వేల 525 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాల్వకు 8 వేల 417 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 6 వేల 830 క్యూసెక్కులు వదులుతున్నారు.

జగన్ ప్రభుత్వంలో అక్రమ కేసులతో వేధించారు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపైన అక్రమ కేసులు పెట్టి వేధించారని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం మీడియాతో అన్నారు. నాటి పాలకుల ప్రోద్బలంతో పోలీసులు నమోదు చేసిన తప్పుడు కేసులు కాబట్టి న్యాయస్థానం కొట్టి వేసిందని చెప్పారు. తనతో పాటు మరో 51 మంది టీడీపీ నాయకులపై కోర్టు కేసుల నుంచి విముక్తి లభించిందని, చిలకలూరిపేట కోర్టులో విచారణ అనంతరం రెండు కేసులను న్యాయమూర్తి కొట్టివేశారని అన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

యడ్లపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హేమలతాదేవి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీపీ ఝాన్సీ దయాసాగర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష ఉంటుందన్నారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

టీడీపీ బీసీ, ఎస్సీ మండల కార్యవర్గ సభ్యుల ఎన్నిక

యడ్లపాడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సంస్థాగత ఎన్నికల్లో భాగంగా యడ్లపాడు మండల బీసీ, ఎస్సీ కార్యవర్గ సభ్యుల ఎంపిక మంగళవారం జరిగింది. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీసీ, ఎస్సీ మండల కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడిగా చాతరాజుపల్లి శివనాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా గుంటుపల్లి కోటేశ్వరరావును ఎన్నుకున్నారు. కాగా మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా కొండెపొగ నాగయ్య, ప్రధానకార్యదర్శిగా దంటు వందనంల ను ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరీముల్లా, కామినేని సాయిబాబు, మండల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి ఎంపీడీవోగా మాధురి


బాధ్యతలు స్వీకరిస్తున్న మాధురి

బొల్లాపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎంపీడీవోగా పీ.మాధురి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ ఆఫ్ ఈవెంట్ రాజు నుంచి బదిలీపై బొల్లాపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

జాబ్‌మేళాలో 73 మంది ఎంపిక

చిలకలూరిపేట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక సేవాసంస్థ అసిస్ట్ సంస్థ ఆవరణలో మంగళవారం అసిస్ట్, స్కిల్ సోనిక్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాలో 73 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జాబ్ మేళాలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, నవత ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్, స్కిల్ సోనిక్స్, హెటిరో డ్రగ్స్, తదితర కంపెనీల ప్రతి నిధులు పాల్గొన్నారు. 150 మంది యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఎం విష్ణుప్రియ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది.

తామర పురుగు, పేనుబంక నివారణపై అవగాహన

నరసరావుపేట రూరల్(ఇసప్పాలెం), సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇసప్పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పత్తి పంటలను వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఐ.శాంతి, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ పత్తి పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కే బ్రహ్మయ్య, వీఏఏ జాహ్నవి, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

భరతముని అవార్డు కైవసం చేసుకున్న కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ విద్యార్థులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్ విద్యార్థులు భరతముని అవార్డు కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ బర్నబాస్ మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతి కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి ఫస్ట్-భరతముని అవార్డ్ ఫర్ ఎక్సలెన్స్ సాంస్కృతిక కార్యక్రమంలో కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ఈ ఘనత సాధించారన్నారు. విద్యార్థులను చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, క్యాంపస్ ఇన్‌చార్జి కే బాపూజీ, నృత్య ఉపాధ్యాయులు వెంకట్, జ్యోతిర్మయి అభినందించారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

యడ్లపాడు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోట గ్రా మంలోని పురాతన కత్తుల బావి ప్రాంగణంలో పేకాడుతున్న ముగ్గురిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.650లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివ రామకృష్ణ వెల్లడించారు.

డీజిల్ అపహరిస్తున్న వ్యక్తిపై కేసు

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాబాపేట వద్ద ఆపి ఉన్న లారీల్లోని డీజిల్‌ను అపహరిస్తున్న పట్టణంలోని శివసంజీవకాలనీ చెందిన కాకాని యశ్వంత్‌ను స్థానికులు పోలీసులకు అప్పగించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మానవతా విలువలకు నిదర్శనం పవన్‌కల్యాణ్ జీవితం

● చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు


ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, పక్కన మక్కెన

వినుకొండటౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అసమాన పోరాట శీలి, మానతా విలువలకు నిలువెత్తు రూపం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. మంగళవారం వినుకొండలో నిర్వహించిన పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో జీవీ ఆంజనేయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో జనసేన నాయకులతో కలిసి జీవీ మొక్కలు నాటారు. కేక్ కట్ చేసి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీవీ మాట్లాడుతూ రాజకీయాలు, సేవా కార్యక్రమాలతో అనుక్షణం ప్రజల కోసమే ఆలోచించే మంచి మనసున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, మరిన్ని శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ రాష్ట్రానికి ఎన్డీఏనే రక్షగా, దిక్సూచిగా తలచి సీఎం చంద్రబాబుకి కుడిభుజంగా పని చేస్తున్నారన్నారు. పల్లెపండుగ పేరు మీద పంచాయతీరాజ్ మంత్రిగా తన బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తూ ఉపముఖ్యమంత్రి పదవికే వన్నె తెచ్చారని కొనియాడారు. జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అంటేనే ప్రశ్నించే తత్వమని, రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన నిలబడ్డారని చెప్పారు.

● వినుకొండ బార్ అసోసియేషన్‌లో వరగాని శివశంకర్ బాబు చౌదరి ఆధ్వర్యంలో, లాయర్ నక్క రమణారావు సారథ్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గం సీనియర్ నాయకుడు ఏజీపీ లాయర్ ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్, మున్సి పాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ లాయర్ నక్క రమణారావు, జనసేన పార్టీ నాయకులు మారెళ్ళ సీతారామాంజనేయులు, భావన రామ్మోహన్, గుర్రపు నాయుడుపాలెం సొసైటీ డైరెక్టర్ శ్రీకాంత్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ముండ్లమూరు రోడ్డులోని రంగా విగ్రహం వద్ద పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాపునేతలు పాల్గొని కేక్ కట్ చేసి అన్నదానం చేశారు.

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న జనసేన రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, పట్టణ అధ్యక్షుడు ప్రసాదు తదితరులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి లో పండ్లు పంపిణీ, ఇస్సపాలెం అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు, పట్టణంలో మార్కెట్ సెంటర్, జనసేన కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎన్ఈసీ కాలేజీలో ర్యాలీ నిర్వహించారు. రామిరెడ్డి పేటలో చీరెల పంపిణీ, అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జీవీఎస్ ప్రసాదు, అచ్చుల సాంబశివరావు, వీరవల్లి వంశీ, బెల్లంకొండ అనిల్, బెల్లంకొండ ఈశ్వర్, దుర్గకుమారి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఆళ్ళ శ్రీను, అష్రూఫ్, మేడిశెట్టి రామారావు, మిరియాల సోము పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో.....


విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న జనసేన నేత రాజారమేష్

చిలకలూరిపేట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిపారు. బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో పవన్‌కల్యాణ్ గోత్ర నామాలతో ఆకుపూజ కార్యక్రమం నిర్వ హించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. పాటి మీద ప్రాంతంలోని బాపూజీ వృద్ధాశ్రమం, బ్యాంక్ కాలనీలో గల ప్రశాంతి వృద్ధాశ్రమంలో, గణపవరంలోని తులసి వనం వృద్ధాశ్రమం, నరసరావుపేట సెంటర్ లోఅన్నదానం చేసి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. 19వ వార్డు లోని ఉర్దూ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, పఠాన్ ఖాదర్బాషా, మేకల రామారావు, దడదాసుల శరత్, పాపన హనుమంతరావు, షేక్ మునీర్ హాసన్, ఆముదాల లీలా కిషోర్, కరీముల్లా పాల్గొన్నారు

రాధారంగా మిత్రమండలి, జనసేన నేత అచ్చుకోల మురళీకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సత్కారం పొందిన ఉపాధ్యాయిని చెంగల్వ పద్మజ

చిలకలూరిపేట ఉపాధ్యాయినికి ప్రతిభా పురస్కారం

చిలకలూరిపేట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): గుంటూరు, చలపతి ఇంజనీరింగ్ కళా శాలలో సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారానికి స్థానిక జీవీఐటీ పాఠశాల బయాలజీ ఉపాధ్యాయురాలు కె.చెంగల్వ పద్మజ ఎంపికయ్యారు. పల్నాడు జిల్లాలో ఉత్త మ ఉపాధ్యాయినిగా ఉన్న ఆమెను ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ కేఎస్ లక్ష్మణ రావు సన్మానించి ప్రతిభా పురస్కారాన్ని అందించారు. పాఠశాల చైర్మన్ పారేపల్లి ఉదయ్ కుమార్, ప్రిన్సిపాల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయిలు పద్మజను అభినందించారు.

శంకరభారతిపురం జడ్పీహెచ్‌ఎస్‌లో టెన్నికాయిట్ ఎంపికలు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శంకర భారతిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో స్త్రీ, పురుషుల విభాగంలో టెన్నికాయిట్ ఎంపికల పోటీలు నిర్వహించామని అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ జానకి రామయ్య మంగళవారం తెలిపారు. నకరికల్లు వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి డీ కోటేశ్వరరావు, ఎస్‌బీ పురం జడ్పీహెచ్ఎస్ నుంచి ఆర్ సాయిగణేష్, వీ వీరతేజేశ్వర్, నకరికల్లు నుంచి పీ ఆంజనేయులు, స్త్రీల విభా గంలో నకరికల్లు వంగా వెంకటరెడ్డి ఉన్నత పాఠశాల నుంచి బీ వైశాలి, రాజుపాలెం కేజీబీవీ నుంచి బీ రాజ్యలక్ష్మి, నాదెండ్ల కేజీబీవీ నుంచి జె.సిరివల్లి, టీ నవ్య పోటీలకు ఎంపికయ్యారన్నారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో ఈ నెల 13, 14 వ తేదీల్లో జరిగిగే సీనియర్ స్త్రీ, పురుషుల రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా పీ తిరుపతిరావు, సీహెచ్ పుల్లయ్య, జీ ఝాన్సీ రాణి, ఎన్ రాణి, పీ రమాదేవి బాయ్, లక్ష్మితిరుపతమ్మ వ్యవహరించారు.


ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు జానకి రామయ్య తదితరులు

ఎస్సీ కాలనీ అభివృద్ధిలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నూజెండ్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కమ్మవారిపాలెం ఎస్సీ కాలనీ అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డ్వామా పీడీ, స్పెషల్ అధికారి సిద్ధ లింగమూర్తి అన్నారు. స్థానిక కమ్మవారిపాలెం ఎస్సీ కాలనీలో అధికారులతో కలసి కాలనీ వాసుల సంక్షేమంపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. డ్వామా పీడీ మాట్లాడుతూ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు పీ-4 కార్యక్రమం అమల్లో భాగంగా కాలనీ వాసులను దత్తత తీసుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీ.రమేష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో ఎస్ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గంగినేని రాధాకృష్ణమూర్తి, కంచుమాటి నరేష్, మండ ల స్థాయి అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి అభినందన

వినుకొండటౌన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): వినుకొండ జడ్పీ బాలికల హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని బండారు రవళి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం శైలజకుమారి తెలిపారు. ఈ మేరకు జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ గత నెల 28 నుంచి 31వ తారీకు వరకు ప్రకాశం జిల్లా చేవూరులో జరిగిన 11వ అంతర జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ జూనియర్ బాలికల విభాగం లో రవళి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ నెలాఖరులో తమిళ నాడులో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొనున్నట్లు వివరించారు. ఈ సం దర్భంగా రవళిని ప్రధానోపాధ్యాయిని జ్ఞాపిక బహూకరించి సత్కరిం చారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం


సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండలం కుంకలగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1985-86 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు నరసరావు పేటలోని ఓ రెస్టారెంట్‌లో సమావేశం అయినట్లు వీరవల్లి సాంబశివరావు మంగళవారం తెలిపారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వీరు 40 సంవత్సరాల తర్వాత కలిశారు. కార్యక్రమంలో బొడ్లపాటి రామిరెడ్డి, అర్వపల్లి సుబాకర్‌రావు, కనుమూరి సుబ్బారావు, అట్లూరి శ్రీనివారెడ్డి, షేక్ మస్తాన్, చీకటి శ్రీనివాసరావు, గాదె బాల శ్రీనివాసరావు గార్ల పాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెన్నై వైద్యశాలలో పింఛన్ అందజేత


చెన్నై వైద్యశాలలో పింఛను అందజేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ మహేశ్వరరెడ్డి

నూజెండ్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పువ్వాడ గ్రామానికి చెందిన తలసేమియా వ్యాధి బాధితుడైన ముట్లూరి చందు, లూకాలకు చెన్నై ఆస్పత్రిలో పువ్వాడ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ మహేశ్వరరెడ్డి మూడు నెలల పింఛన్ రూ.60వేలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మహేశ్వరరెడ్డిని అభినందించారు.

కొత్తపేట వినాయక మండపంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, భక్తులు

వినుకొండ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొత్తపేట ఎన్టీ ఆర్ రహదారి (స్టేట్ బ్యాంక్ స్ట్రీట్) నందు 14వ గణేష్ వార్షికోత్సవం లో భాగంగా ఈ సంవత్సరం 13 అడుగుల భారీ గణనాథుడిని ఏర్పా టు చేశారు ఈ ఉత్సవాలకు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భారీగా తరలివచ్చిన భక్తులు పట్టణ ప్రజలు కోసం భారీ పాటకచేరి, మ్యూజికల్ నైట్ మార్కాపురం చెందిన శ్రీను భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ సత్యనారాయణ, రెడ్డి బంగారయ్య, శివయ్య, వార్డ్ కౌన్సిలర్ బ్రహ్మయ్య, కూచి రామాంజనే యులు, గుడివాడ చిన్న గురునాథం, ఆర్ శివారెడ్డి కమిటీ సభ్యులు పాల్గొని గణనాథుని పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

● రొంపిచర్ల మండలంలోని కొనకంచివారిపాలెంలో తూర్పు బజారులో వినాయక చవితి సందర్భంగా గణనాధుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వినాయకుని వద్ద ఉంచిన లడ్డును జాగర్లమూడి బ్రదర్స్ రూ.1.16 లక్షలకు సోమవారం రాత్రి వేలంలో దక్కించుకున్నారు. మంగళవారం నిమజ్జనోత్సవం మేళ తాళాల మధ్య జరిగింది.

కారుమంచిలో....

కారుమంచి(శావల్యాపురం),సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కారుమంచి గ్రామంలోని సత్రం సెంటర్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహం వద్ద నిర్వహించిన స్వామి వారి లడ్డు వేలంపాట లో గ్రామానికి చెందిన బనగానపల్లి సిద్దయ్య రూ.20వేలకు, రెండో లడ్డును గుంటకల అవినాష్ రూ.8వేలకు దక్కించుకొన్నారు. అనం తరం వినాయకవిగ్రహాన్ని మేళతాళాలతో గ్రామపురవీధుల్లో ఊరేగించి సమీపంలో ఉన్న అద్దంకిబ్రాంచ్ కెనాల్‌లో నిమజ్జనం చేశారు.


వేలంలో స్వామివారి లడ్డూను దక్కించుకొన్న సిద్దయ్య

దిశా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ వెంకటరమణ కారుమంచికి విచ్చేసి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎవరైనా లేనిపోని గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని కమిటీసభ్యులు, గ్రామస్థులను హెచ్చరించారు.

● నాదెండ్ల మండలంలోని గణపవరంలో మూడు వినాయక విగ్రహాలు, తూబాడు, సాతులూరు తదితర గ్రామాల్లోని ఏడు విగ్రహా లను ప్రధాన వీధుల్లో ఊరేగించి నిమజ్జనానికి తరలించారు.

రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి

● ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

శావల్యాపురం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతుల కు ఎరువుల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయులు అధికారులను ఆదేశించారు. శావల్యాపురం, కారుమంచి సొసైటీ కార్యాలయాలు, గ్రోమోర్ సెంటర్లలో యూరియా నిల్వలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శావల్యాపురం సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాధం, సీఈవో జాలాది నాగప్రసాద్ చీఫ్‌విప్ జీవీ దృష్టికి తీసుకెళ్లారు. కొంతమంది రైతులు వరినాట్లు పూర్తయి ఎరువు లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ వరినాట్లు పూర్తి కాలేదని వ్యవసాయాధికారులు ఎరువుల సరఫరా నిలిపివేశారని జీవీకి విన్నవించారు. వెంటనే స్పందించిన జీవీ మార్క్‌ఫెడ్ మేనేజర్‌కు ఫోన్‌చేసి నియోజకవర్గంలో ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. అనంత రం జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావుకు ఫోన్‌చేసి ఎరువుల కొరతను వివరించారు. బుధవారం సాయంత్రానికి శావల్యాపురం, వేల్పూరు గోడౌన్‌లకు 20టన్నులు, రైతుసేవాకేంద్రాలకు 20టన్నులు ఎరువులను సరఫరా చేస్తామని డీడీఏ జీవీకి తెలిపారు.

ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారు లింగంగుంట్లలో గల జిల్లా ప్రభుత్వ వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం సందర్శించారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించారు. క్రిటికల్ కేర్ యూనిట్‌ను త్వరగా పూర్తిచేయాలన్నారు. పట్టణంలోని వైద్యవిధాన పరిషత్ వైద్యశాలలో ఉన్న మదర్ అండ్ చైల్డ్ బ్లాక్ ను జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించాలని కమిటీకి చదలవాడ సూచించారు. కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కీరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, వైద్యులు డాక్టర్ సురేష్, కమిటీ సభ్యులు డాక్టర్ భారతీదేవి మల్లికార్జునరావు వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదిన కేక్‌కట్ చేసి వైద్యులకు కమిటీ సభ్యులకు పంచిపెట్టారు.

స్త్రీనిధి లావాదేవీలపై ప్రత్యేక బృందం తనిఖీ


గంటవారిపాలెంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

శావల్యాపురం(గంటవారిపాలెం), సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంటవారిపాలెంలో డ్వాక్రా మహిళలు తీసుకొన్న స్త్రీనిధి రుణాలు, చెల్లింపులకు సంబంధించిన లావాదేవీలను కేంద్రం నియమించిన ప్రత్యేక బృందం సభ్యులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. కేంద్ర బృందం సభ్యులు శ్రీకాకుళం, విజయవాడ, నరస రావుపేట ఏజీఎంలు నాగేశ్వరరావు, చినబుల్లెయ్య, నరసింహారావులు పాల్గొని డ్వాక్రా మహిళలు తీసుకొన్న రుణాలు, కడుతున్న కిస్తీలు, చెల్లించిన నగదుకు వీవోఏలు రసీదులు సక్రమంగా ఇస్తున్నారా, చెల్లించిన రుణం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా, వ్యత్యాసాలు ఏవైనా ఉన్నాయా వంటి అంశాలను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ తనిఖీలకు పల్నాడు జిల్లాలో 6 గ్రామాలను ఎంపిక చేయగా గంటవారిపాలెం కూడా ఉందన్నారు. స్త్రీనిధి లావాదేవీల్లో అక్రమాలు జరగకుండా పారదర్శకతను పెంచేందుకు కేంద్రం విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తుందని, ఫోన్‌పే ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. ఇన్‌చార్జి ఏపీఎం అబ్బూరి రామారావు, వీవోఏ దానమ్మ పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్‌లో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ


విద్యార్థిని తొగటి శ్రావ్యను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు

ఈపూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గతనెల 30, 31 తేదీలో నంద్యాల జిల్లా, డోన్‌లో జరిగిన 8వ రోప్ స్కిప్పింగ్ చాంపియన్ పోటీలో ఈపూరు కస్తూర్బాగాంధీ విద్యాలయం 6వతరగతి విద్యార్థిని తొగటి శ్రావ్య ద్వితీయస్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ పీ జ్యోతి తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పా రు. శ్రావ్యను పీడీ ఝాన్సీ, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతి ఆంధ్రుడి గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా ఉంటారు

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి


డాక్టర్ వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చరిత్ర ఉన్నంత కాలం ప్రతి ఆంధ్రుడి గుండెల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా ఉంటారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్ వర్ధంతి పురస్కరించు కొని స్థానిక లింగంగుంట్లలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. పలుచోట్ల ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉన్న సుమారు 15 విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

● రొంపిచర్ల మండలంలోని గ్రామాల్లో దివంగత వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● వినుకొండటౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వైసీపీ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ వైఎస్సార్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద రామగిరి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని బొల్లా ప్రారంభించారు. శ్రీ యోగివేమారెడ్డి సేవాసమితి వినుకొండ వారి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా

● శావల్యాపురం : మండలంలోని కనమర్లపూడిలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● యడ్లపాడు : మండలంలోని పలు గ్రామాల్లో వైసీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. యడ్లపాడులో వైసీపీకి చెందిన రెండు వర్గాల వారు వేర్వేరుగా కార్యక్రమాలను నిర్వహించారు.


వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి విడదల రజిని

● చిలకలూరిపేట, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకా లను అమలు పరచి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ మంత్రి విడదల రజిని మంగళవారం అన్నారు. స్థానిక నరసరావుపేట రోడ్డులో ఉన్న రజిని క్యాంపు కార్యాలయం వద్ద, భాస్కర్ థియేటర్ సెంటర్, పలు వార్డుల్లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఆమెతో పాటు పార్టీ స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.